ప్రజాశక్తి
తూర్పుగోదావరి
ఆదివారం
జనవరి - 7
2018
పేజీలు 12

ఫలపుష్ప ప్రదర్శనను తిలకిస్తున్న పుదుచ్ఛేరి సిఎం నారాయణసామి తదితరులు



తూర్పులో హామీల జల్లు

సోత్కర్షకే ప్రాధాన్యతనిచ్చిన చినబాబు
ఎన్నికల ప్రచారంలా సాగిన మంత్రి లోకేష్ పర్యటన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు, కాకినాడ

పెద్దాయన బాటలోనే నడుస్తూ తండ్రికి మించిన తనయుడిలా తూర్పులో చిన బాబు హామీల జల్లు కురిపించారు. ప్రసంగాల్లో సోత్కర్షకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అదిచేశాం.. ఇది చేశాం అంటూ చెప్పుకున్నారు. శనివారం జిల్లాలో జరిగిన మంత్రి నారా లోకేష్ పర్యటన ఆద్యంతం ఎన్నికల ప్రచారాన్ని తలపించింది.

తూర్పుగోదావరి జిల్లాలో పంచాయతీరాజ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం సుడిగాలి పర్యటన జరిపారు. పర్యటన అంతా కాకినాడ మెట్టలోనే సాగింది. శుక్రవారం అర్ధరాత్రే ఆయన కాకినాడకు చేరుకున్నారు. అక్కడే ఆర్అండ్‌బి అతిథిగృహంలో బస చేశారు. శనివారం ఉదయం ఉపముఖ్య మంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ చైర్మన్ జోతుల నవీన్, టిడిపి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు, ఎంఎల్‌ఎలు వనమాడి కొండబాబు, ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఎస్‌పి విశాల్‌గున్ని తదితరులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి లోకేష్ కచేరిపేటలోని నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు. కాకినాడ రూరల్ మండలం పండూరులోని తాగునీటి రిజర్వాయర్‌ను ప్రారంభించారు.



ప్రత్తిపాడులో మాట్లాడుతున్న లోకేష్

ప్రత్తిపాడు, గండేపల్లిలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఆర్థిక కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందంటూ చెప్పుకొచ్చారు. అద్దె ఇంట్లో నివశించారన పేర్కొన్నారు. కేంద్ర పథకాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలుగా చెప్పుకొచ్చారు. ఒకపక్క జన్మభూమి సభల్లో సమస్యలు పరిష్కారం కావట్లేదంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నా... సమస్యలన్నీ పరిష్కరించేశామంటూ గొప్పలకుపోయారు. తమ హయాంలోనే పంచాయతీలకు భవనాలు ఏర్పాటు చేశామన్నారు. అంగన్‌వాడీ భవనాలు, సిమెంట్ రోడ్లు, ఎల్ఇడి బల్బుల పంపిణీ కూడా టిడిపి ప్రభుత్వమే చేసినట్టు తెలిపారు.

అంగరంగ వైభవంగా ప్రజాఉత్సవాలు

4,7లో

గ్రామాన్ని అభివృద్ధి చేయకుంటే ఉద్యమమే

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి- అల్లవరం

ఓడలరేవు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని, లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హెచ్చరించారు. అల్లవరం మండలం ఓడలరేవులో ఒఎన్‌జిసి నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 17వ రోజు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో దడాల సుబ్బారావు ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల బృందం గ్రామంలో పర్యటించింది. ఓడలరేవు పంచాయతీ వద్ద జరుగుతున్న దీక్షా శిబరానికి చేరుకుని మద్దతు తెలిపింది. అనంతరం ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి ఒఎన్‌జిసి ఇప్పటివరకు

వార్త 4లో



ఓడలరేవు గ్రామస్తులతో మాట్లాడుతున్న దడాల

కష్టపడి పనిచేస్తేనే విజయాలు

మిస్‌వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా ఓలాడర్స్

ప్రజాశక్తి-కాకినాడ

కష్టపని పనిచేస్తేనే విజయాలు సొంతమవుతాయని మిస్‌వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా ఓలాడార్స్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జి కన్వెన్షన్ హాల్లో శనివారం రాత్రి నిర్వహించిన

వార్త 4లో



కార్టూ'నిజం'



మనదగ్గర లాక్కున్న భూముల్తో...
'రుణం'తీసుకొని.. మన రుణం మాత్రం మాఫీ
చేయడంలేదురా..!!

జెసి కోర్టులోనూ తాత్సారం

శిరోముండనం బాధితులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

శిరోముండనం బాధితులకు నేటికీ తిప్పలు తప్పట్లేదు. ఘటన జరిగి 21 ఏళ్లయినప్పటికీ బాధితులు న్యాయం కోసం ఇంకా కోర్టులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. నిందితులు కేసును తప్పుదారిపట్టించేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. చివరికి జిల్లా అధికారుల కోర్టులో కూడా బాధితులకు కష్టాలు తప్పట్లేదు. అట్రాసిటీ కేసు నమోదు చేసి 21 ఏళ్ల తర్వాత బాధితుల కుల ధృవీకరణపై విచారణ చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇక్కడ కూడా వాయిదాలు వేస్తూ బాధితులను ఇబ్బందులకు పాలుచేయడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నిందితులకు లబ్ధి చేకూర్చేందుకే అన్నట్లు ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రామచంద్రపురం నియోజకవర్గం వెంకటాయపాలెం గ్రామంలో ఇద్దరు దళితులకు శిరోముండనం చేసిన కేసును నీరుగారుస్తూ వస్తున్నారు. ప్రధాన నిందితునిగా ఉన్న ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు కేసును తప్పుదారిపట్టించేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కేసును ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు విశాఖ కోర్టుకు బదిలీ చేయించుకోవడం, ఆ తర్వాత కేసు విచారణ జరగకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తూ వస్తున్నారు. టిడిపి అండతో గతేడాది పిపిని కూడా మార్చేస్తూ ఉత్తర్వులు ఇప్పించుకున్నారు. ఇదిలా ఉంటే నిందితులు న్యాయం కోసం కాళ్లరిగేలా తిరుగుతూనే ఉన్నారు. తాజాగా దళితులతోనే బాధితులు ఎస్‌సి కాదని, బిసిసిగా

వార్త 4లో

పలుచోట్ల జన్మభూమి గ్రామసభలు



మాట్లాడుతున్న డిసిఇ పాండురంగారావు

ప్రజాశకి- అలమూరు

టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు సముచిత స్థానం దక్కిందని ఎంఎల్‌సి మంతెన సత్యనారాయణ రాజు, మాజీ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. ములస్థానంలో సర్పంచ్ వై.వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమిలో వారుపాల్గొ న్నారు. సమస్యల పరిష్కారానికే జన్మభూమిని నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.ధనలక్ష్మి, జెడ్‌పిటిసి మమత, డిసి అధ్యక్షులు వెంకటరత్నం పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని అంగర, పడమర కండ్రిగ, నాగులచెరువు, వాకతిప్ప గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ ప్రత్యేకాధికారి బి.సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్‌వివి.రెడ్డి, ఎంపిపి కాదా వెంకట రాంబాబు పాల్గొన్నారు.

ఆలమూరు : ప్రతి ఒక్కరు సమాజ వికాసానికి కషిచేయాలని అప్పుడే కుటుంబాలకు మనుగడ సాధ్యమవుతుందని జిల్లా కో ఆపరేటివ్ అధికారి పాండురంగారావు అన్నారు. జొన్నాడలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన జన్మ భూమిలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, ఎఎంసి చైర్మన్ ఈదల నల్లబాబుపాల్గొన్నారు.

అనపర్తి : ఉద్యోగ, ఉపాధ్యాయులకు భవిష్యత్తు లేకుండా చేసే సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. శనివారం మండలంలో పొలమూరు, మహేంద్రవాడ గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం లో మండలంలోని ఆయా గ్రామాల టీచర్లతో కలిసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభల్లోనూ వినతిపత్రాలు అందించనున్నామని ఆయన తెలిపారు. ఈనెల 9న జరిగే పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో టీచర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మహిళా ఉపసంఘం నాయకులు ఎ.ఆదిలక్ష్మి, ఎ.గాయత్రిదేవి, వి.శాంతికుమారి, దుర్గాదేవి, కె.సైదాబాయి పాల్గొన్నారు.

అనపర్తి : గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పొలమూరు గ్రామములో సర్పంచ్ గుడాల రామ్‌కుమార్ అధ్యక్షతన జన్మభూమిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సీతామహాల్సక్ష్మి, ఎంపిపి తేతలి ఉమామహేశ్వరి, తహశీల్దార్ ఆదినారాయణ పాల్గొన్నారు.

తాగునీటి కోసం రూ.22 వేల కోట్లు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రాష్ట్రంలో తాగునీటి కోసం రూ.22 వేలకోట్లను కేటాయించామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. శనివారం రూ.15 కోట్లలతో నిర్మించిన పండూరు వాటర్ స్కీమ్‌ను ఆయన ప్రారంభించారు. ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాకినాడ నియోజకవర్గంలోని గోదావరి జలాలను శుద్ధిచేసి పండూరు వాటర్ స్కీమ్ ద్వారా 16 గ్రామాలకు తాగునీరును అందిస్తున్నామన్నారు. 2019 నాటికి రాష్ట్రంలో అన్నీ గ్రామాలకు తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లను చేపడుతున్నామన్నారు. దీని కోసం జిల్లాలో రూ.3,300కోట్లు ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో తాగునీటి సమస్యను పరిష్కరించిన తరువాతే ఓట్లు అడగడానికి వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, ఎంఎల్‌సి రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంపీ తోట నరసింహం, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జెడ్‌పి చైర్మన్ జ్యోతులు నవీన్ పాల్గొన్నారు.

సైన్స్‌తోనే పురోభివృద్ధి

ప్రజాశక్తి - మండపేట

సైన్స్‌తోనే పురోభివృద్ధి సాధించొచ్చని సైంటిఫిక్ స్టూడెంట్ సొసైటీ అధ్యక్షులు ఎస్‌జి శ్రీనివాస్అన్నారు. మండలంలోని తాపేశ్వరంలో శ్రీ పోలిశెట్టి సత్తిరాజు, భూషణం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సురుచి పుడ్స్ సంస్థ అధినేత పోలిశెట్టి మల్లిబాబు, అయినవిల్లి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ నూతన దుస్తులను పంపిణీ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 134 మంది పారిశుధ్య కార్మికులకు తన సొంత డబ్బులు రూ.82 వేలతో వీటిని కొనుగోలు చేసి అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వివి కన్యాకుమారి, కౌన్సిల్ సభ్యులు వాసా రవికిరణ్‌బాబు, బండి గోవిందు, రాంబాబు పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - మండపేట

చోరీలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ మున్నా రాజు అన్నారు. స్థానిక గొల్లపుంత కాలనీలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. పండుగ సమయంలో అధికంగా దొంగతనాలు జరుగుతాయన్నారు. ఇళ్లు విడిచి బయటకు వెళ్లేవారు ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యార్థులు అన్నింటా రాణించాలి

ప్రజాశక్తి - మండపేట

చదువుతో పాటు ఆటపాటల్లోనూ విద్యార్థులు రాణించాలని టిడిపి ఉపాధ్యక్షులు వి.సాయికుమార్‌బాబు అన్నారు. శనివారం ఎస్‌విఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే చదువుకు అదనపు అర్హత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, ఎంఇఒ నాయుడు రామచంద్రరావు పాల్గొన్నారు.

మందేశ్వరస్వామి ఆలయంలో సినీనటుడు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-కొత్తపేట

మందేశ్వరస్వామి ఆలయంలో సినీనటుడు, మా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ కటుంబ సమేతంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు దేవస్థాన చైర్మన్ సూర్యనారాయణమూర్తి, కార్యనిర్వహణాధికారి వివివిఎస్ఎన్.మూర్తి ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజేద్రప్రసాద్ మాట్లాడుతు గతంలో పలమార్లు ఆలయాని దర్శించుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సిహెచ్.విజయకృష్ణమోహన్, ధర్మకర్తలు శీలం శ్రీనువాసరావు, పినిశెట్టిదేవి, జివి.చంద్రమౌలేశ్వరావు పాల్గొన్నారు.

నేడు 5కె రన్ ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆదివారం ఉదయం 6గంటలకు 5కె రన్ స్థానిక వియస్‌ఎమ్ కళాశాల నుంచి శ్రీకృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడ మైదానం వరకు కొనసాగుతుందని మున్సిపల్ కమీషనర్ చిలకమర్తి శ్రీరామ శర్మ ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్ఎల్ఎ తోట త్రిమూర్తులు హాజరై ప్రారంభిస్తారని కమీషనర్ తెలిపారు. ఈకార్యక్రమానికి వార్డు కౌన్సిలర్స్‌లు, కోఆప్షన్ సభ్యులు తమ వార్డులోని ప్రజలను ఈ కార్యక్రమానికి తీసుకోని రావాలని శ్రీరామ శర్మ కోరారు. పురపాలక సంఘ పరిధిలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులతో కలిసి వచ్చి 5కె రన్ కార్యక్రమంలో పాల్గొనినాలని కమీషనర్ సి.హెచ్.యస్ శర్మ కోరారు.

విద్యార్థులకు యోగా శిక్షణ

రామచంద్రపురం : స్థానిక విఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల్లో డిప్లమో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎనిమిది రోజుల పాటు ప్రముఖ యోగా గురువు శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్.మూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామచంద్రరావు మాట్లాడారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.బాలాజి, జివివి.సత్యనారాయణ, కెవివి.గున్నేశ్వరరావు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

ఆదివారం 7 జనవరి 2018

ఉత్సాహంగా జన్మభూమి గ్రామసభలు

ప్రజాశక్తి - మధురపూడి

అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జన్మభూమి కమిటీ సభ్యులు, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిండి లక్ష్మీనారాయణ తెలిపారు. కోరుకొండ మండలం గాడాలలో జరిగిన జన్మభూమి - మావూరి గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, ఎంఆర్ఒ హుస్సేన్, ఎంఇఒ కుశలవ్‌దొర, బుద్ధా బాపూజీ, పంచాయతీ కార్యదర్శి సత్యానందం, విఆర్ఒ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు శాసన మండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. 50 వార్డులో కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆదిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, మేయర్ పంతం రజనీ శేషసాయి పాల్గొన్నారు. ఏడో వార్డులో జరిగిన జన్మ భూమి- మాఊరు కార్యక్రమానికి మేయర్ పంతం రజనీ శేషసాయి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎంఎల్ఎ ఆకుల సత్యనారాయణ, కమిషనర్ విజయ రామరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృత్యువాత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక అన్నపూర్ణమ్మపేట రైల్వే గేటు వద్ద ఒక హోటల్‌లో పనిచేసే మహిళ శనివారం రాత్రి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. ఇందిరానగర్ బ్రాడీపేటకు చెందిన వెంగళ సునీత(34) హోటల్‌లో పిండిరుబ్బుతుండగా గ్రైండర్‌కి విద్యుత్ ప్రవహించి ఒక్కసారిగా షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేకాట ఆడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక పెద్ద ఆంజనేయ స్వామి గుడి వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సిహెచ్. విద్యాసాగర్ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - బిక్కవోలు

కొంకుదురు గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైనట్లు బిక్కవోలు ఎస్ఐ వి.వినయ్‌ప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన ఆముదవలస మంగ (32) గతనెల 31న తన మావయ్య మండలంలోని చాడన మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో చుట్టుపక్క గ్రామాల్లో, బంధువుల ఇంటి వద్ద వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో శనివారం ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - పిఠాపురం

రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయాలపాలయ్యారు. మంగితుర్తి నుంచి పిఠాపురం వస్తున్న ఆటో కత్తిపూడి నుంచి కాకినాడ వెళ్తున్న కారు బైపాస్ రోడ్డులో ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయాలపాలయ్యారు. ఇది గమనించిన స్థానికులు క్షతగాత్రులను పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చింతూరు : రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయాలపాలయ్యారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న మద్యం షాపు సమీపంలో టాటా మ్యాజిక్, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుంట గ్రామానికి చెందిన పొడియం పొల్లాదర్ గాయాలపాలయ్యాడు. ఇది గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని చింతూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు.

బైక్‌పై నుంచి జారి పడి...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక హుకుంపేట వద్ద శుక్రవారం రాత్రి ఐఎల్‌టిడి జంక్షన్‌కి చెందిన చింతకుల రమణ మహిళ తమ సమీప బంధువు బైక్‌పై హుకుంపేట వెళ్తుంది. ఈ క్రమంలో బైక్‌పై నుంచి జారి పడి గాయాలపాలైంది. సమాచారం తెలుసుకున్న ఆమె సోదరి ఆటోలో ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతుంది.

బైక్ చోరీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక శ్యామల థియేటర్ సెంటర్ శ్రీకేష్ హోటల్ వద్ద శనివారం మధ్యాహ్నం ఒక బైక్ అపహరణకు గురైంది. భైరవపాలెంకు చెందిన కొత్తా బుత్తల విష్ణు శనివారం మధ్యాహ్నం బైక్‌పై రాజమహేంద్రవరం వచ్చాడు. శ్రీకేష్ హోటల్ వద్ద పార్క్ చేసి భోజనం చేసి వచ్చే సరికి బైక్ చోరీకి గురైంది. దీంతో టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానిక మోరంపూడి జంక్షన్ నుంచి నామవరం వెళ్లే రోడ్డులో సాయినగర్ దుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ సంఘటనలో సాయినగర్ వాటర్ ట్యాంక్ వద్ద నివాసం ఉంటున్న వాసిరెడ్డి ఫణిధర్ (44) మృతి చెందాడు. అతను దుర్గమ్మ ఆలయం వద్ద కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి షాపు మూసివేసి ఇంటికి నడచి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో బస్సు ధ్వంసం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక ఐఎల్‌టిడి జంక్షన్ వద్ద ఒక ట్రావెల్ బస్సును లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో బస్సు ధ్వంసం అయింది, న్యూ మార్నింగ్ స్టార్ బస్సు హైదరాబాద్ నుంచి శనివారం ఉదయం రాజమహేంద్రవరం వస్తుండగా ఐఎల్‌టిడి జంక్షన్ వద్దకు వచ్చేసరికి ఈ సంఘటన జరిగింది. బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

పాస్‌పోర్టు పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా కె.గంగవరం మండలం బాలాంతరంకి చెందిన మల్లిపూడి కిరణ్ రాజాకి చెందిన పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. జె2325045. 30-12-2017వ తేదీన అమలాపురంలోని నల్ల వంతెన వద్ద మా పెదనాన్నగారి ఇంటినుండి కిమ్స్ మెడికల్ కాలేజీకి వచ్చేసరికి మార్గ మధ్యలో పడిపోయినది. ఈ అడ్రస్‌కు అందజేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

మల్లిపూడి కిరణ్‌రాజా, బాలాంతరం.
కె. గంగవరం మండలం, తూ.గో.జిల్లా
సెల్ నెం.9494061122

రెండు లారీలు సీజ్

ప్రజాశక్తి - రావులపాలెం

అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు లారీలను శనివారం సీజ్ చేసినట్లు సిఐ బొక్కాపెద్దిరాజు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సిఐ, ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. 72 పశువులను విశాఖ నుంచి తమిళనాడు వైపుగా కబేళాకు తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేసి డ్రైవరును, క్లీనర్లను అరెస్టు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఇద్దరిపై దాడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరిపై దాడి జరిగింది. ఆదెమ్మదిబ్బకు ఇ బ్లాక్‌కు చెందిన గుత్తుల దుర్గాప్రసాద్ శుక్రవారం రాత్రి కంబాల చెరువు నుంచి ఇంటికి వస్తుండగా భీమేష్, దొరబాబు, పవన్ మరో ఇద్దరు పాత కక్షల నేపథ్యంలో ఇనుప రాడ్డులతో దాడిచేసి గాయపర్చారు. ఇది గమనించిన స్థానికులు దుర్గా ప్రసాద్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుబ్బారావు నగర్‌కి చెందిన కొండ్రుపు చిన్నారావు ఇంటి ముందు చలి మంట కాగుతుండగా అతని కుమారుడు శ్రీను, కోడలు కర్రలతో బెదిరించి చిన్నారావుపై దాడి చేసి గాయపరిచారు. చిన్నారావు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సారా కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం నిర్వహించిన దాడుల్లో 126 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టుచేసినట్లు ఎక్సైజ్ సిఐ పి.నాగభూషణం తెలిపారు. ఈ దాడుల్లో పెద్దాపురం జె.తిమ్మాపురం గ్రామానికి చెందిన పాలిక శాంతిని, పాలిక సీతను, పెద్దాపురం పట్టణానికి చెందిన మన్యం సత్తిబాబును అరెస్టుచేసి మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచామన్నారు. పరారీలో ఉన్న పెద్దాపురం పట్టణానికి చెందిన సీగిరెడ్డి కోటి కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఈ దాడుల్లో ఇఎన్ఎఫ్‌టి కాకినాడ ఇన్‌స్పెక్టర్ బి.గురవయ్య, ఎక్సైజ్ ఎస్ఐ ఎన్.కృష్ణప్రసాద్, ఇఎన్ఎస్‌బి కాకినాడ ఎస్ఐ జె.విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : RAJAMAHENDRAVARAM
I.P.No.31 of 2016

Between:
Vanka Sankara Rao ...Petitioner
And
Perni Nukaratnam and Others ...Respondents

NOTICE

To.
Respondent No.1:
Perni Nukaratnam, W/o.Rama Krishna, Hindu, Aged 40 Years, Business, r/o.D.No.59-2-3, P&T Colony, Rajamahendravaram, RJCJ.

Please take notice that inspite of several notices issued against you. But you are not appearing before this Hon'ble court and evading to receive the same. As such the matter stands posted to 22-2-2018 for your appearance. You have to appear before this Hon'ble court at 10.30 a.m. on 22-2-2018 for filing objections if any personally or through your counsel, failing which the matter will be decided exparte.

// By Order //
Rajamahendravaram
Dt.14-12-2017 **S.K.M.Basha**
Advocate, Rajamahendravaram
Cell: 9866186172

IN THE COURT OF THE 9th ADDITIONAL DISTRICT JUDGE CUM FAMILY COURT AT RAJAMAHENDRAVARAM, E.G.DISTRICT.
O.P.No.280/2017

Between:
Gamini Uma Krishna Rama Mani
And Others ...Petitioners
And
Jogi Vamsy Krishna And 2 Others ...Respondents

R-1: Jogi Vamsy Krishna, S/o.Srinivasa Rao, Hindu, Male, aged -19 Years, Driver of Motor Cycle bearing reg. No.AP37 CR 5000, R/o.Near, Paper Mill, Saibaba Temple, Sriram Nagar, Rajamahendravaram, E.G.District.

The 1st respondent mentioned above may take notice that the above O.P filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 23-01-2018 for service of notice to the said 1st respondent by way of paper publication and hence the 1st respondent may take notice that he has to attend the court at 10.30 A.M. on 23-01-2018 and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

Rajamahendravaram
Dt.21-12-2017 **C.Rama Krishna**
Advocate for the petitioners

మహారాజశ్రీ ఏలూరు అ॥ సీ॥ సివిల్ జడ్జి కోర్టులో
I.P. 71/15

Between:
M/s. స్పీడ్ కూల్, ఏలూరు
ప్రొ॥ నరహరి భాస్కరరావు ...Petitioner
Vs
M/s. S.R.R.E. City and Others ...Respondents

To:
R-11:
M/s. S.L. Electronics, No. 13-1-9, Balabalaji Temple Complex Main Road, Kakinada, PIN: 533 001, E.G.Dist.,

ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరును ఇన్‌సాల్‌వెంట్‌గా ఆర్డరు కోరుచూ పై పిటీషను దాఖలు చేసినందున మీకేమైనా ఆక్షేపణలు ఉన్నచో ది. 8-1-2018 ఉ॥ 10.30లకు పై కోర్టులో హాజరు అయ్యి తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

K.V.R.K.SUBBA RAO
Advocate, Eluru

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.P. 69/2014

Between:
పిటీషనరు: బాలం గణపతి
And
రెస్పాండెంటు: బాలం దుర్గ, W/o. గణపతి, D/o. పీతాని వెంకటరావు, సా॥ నార్కెడిమిల్లి పుంత, నార్కెడిమల్లి, ఆత్రేయపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట JCJ.

పై నెంబరు విడాకుల గ్రంథము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు నిమిత్తం ది. 25-1-2018నకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనిఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
D.V.V.S.N.MURTHY
G.V.V.APPAJI
Advocates for Petitioner
Dt: 15-12-2017 Tanuku

శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం

కొమరగిరి, యు.కొత్తపల్లి మండలం

టెండరు నోటీసు

అర్హత, అనుభవము కలిగిన దేవాదాయ శాఖ/రోడ్లు, భవనముల శాఖ/ పంచాయితీరాజ్ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సంస్థల యందు రిజిస్ట్రేషన్ కలిగిన కాంట్రాక్టర్ల వద్ద నుండి ఈ దిగువ తెలిపిన పనికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని వివరము	అంచనా విలువ రూ.	ధరావత్తు సొమ్ము రూ.	పని పూర్తి చేయు కాలము	షెడ్యూలు ఖరీదు రూ.	సేల్సుటాక్సు రూ.
1	గుడిచుట్టూ ఫ్లోరింగ్ చేయుట	1,50,000/-	2,500/-	1 నెల	500/-	63/-

1) అర్హత: సంబంధిత G.O.Ms. No. 178/ఇరిగేషన్ (P.W), ది. 27-9-1997 ప్రకారము దాని తత్సమానము హిందూ దేవాలయముల నిర్మాణ పనులలో అనుభవము మరియు G.O.Ms. No. 23(1/CAD (PW.CAD) డిపార్టుమెంటు ది. 5-3-99 ప్రకారము 2) టెండరు షెడ్యూలు కొరకు అప్లికేషన్ పెట్టుటకు ఆఖరు తేది. 16-1-2018. 3) టెండరు షెడ్యూలు జారీ తేది. 20-1-2018 నుండి 4) టెండర్లు స్వీకరించు తేది. 25-1-2018 మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు. 5) టెండర్లు తెరచు సమయము ది.25-1-2018 సాయంత్రం 4 గం॥లకు కార్యనిర్వహణాధికారి వారిచే గాని/ అధీకృతుడైన వారిచే గాని హాజరైన టెండరుదారుల లేదా వారి అధీకృత ఏజంట్ల సమక్షంలో తెరవబడును. 6) టెండరు షెడ్యూలు కొరకు అప్లికేషన్‌తో ఈక్రింది వానిని జతపరచవలెను. (ఎ) షెడ్యూలు ఖరీదు నగదు లేదా డి.డి. రూపమున మరియు ధరావత్తు సొమ్ము కార్యనిర్వహణాధికారి, శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం, కొమరగిరి, యు.కొత్తపల్లి మండలం వారి పేర డి.డి. రూపమున చెల్లించవలెను. బి) సేల్స్‌టాక్స్ సి.టి.ఓ. కాకినాడ వారి పేర డి.డి. కట్టవలయును. సి) రిజిస్ట్రేషన్, సేల్స్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు జతపరచవలెను. 8) ఏ కారణము తెలుపకయే ఏదేని లేదా అన్నీ అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు. మిగిలిన వివరములు కార్యాలయము పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

పిఠాపురం **సి.హెచ్.వి.రమణమూర్తి**
ది.5-1-2018 కార్యనిర్వహణాధికారి

ఎన్నికల ప్రచార వేదికలుగా జన్మభూమి సభలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మిడియం బాబూరావు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి సభలు ఎన్నికల ప్రచార వేదికలుగా మారాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డాక్టర్ మిడియం బాబూరావు విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీల్లో నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. వెంటనే మన్యంలో ప్రత్యేక డిఎస్‌సిని ప్రకటించాలన్నారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. జన్మభూమి సభల్లో మాట్లేందుకు టిడిపి నాయకులు, అధికారులకు తప్ప ఇతర ఏ రాజకీయ పార్టీకీ అవకాశం ఇవ్వట్లేదన్నారు. మూడేళ్లలో ప్రభుత్వం పేదల కోసం ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతుందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులు ఆగిపోయాయన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 83 వేల కుటుంబాలకు చెందిన సుమారు 2 లక్షల మంది ప్రజలు నిర్వాసితులవుతున్నారని చెప్పారు. వీరికి పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తిగా పునరావాసం, నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యలను సిపిఎం అడ్డుకుంటుందని స్పష్టం చేశారు.

మౌజన్ హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

రాజమహేంద్రవరంలో ముస్లిం మత నాయకుడు మౌజన్ హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం రాజమహేంద్రవరం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మసీదులో హుండీ దొంగతనం కోసం వచ్చిన నిందితుడు మౌజన్‌ను హత్య చేశాడని పోలీసులు చెబుతున్నారన్నారు. ఇది నమ్మశక్యంగా లేదన్నారు. మసీదులో హుండీ ఉండదని, మసీదులో డబ్బులు కూడా ఉండవని హుండీల దొంగకు తెలియదా అని ప్రశ్నించారు. దొంగతనం కోసమే నిందితుడు రాజమహేంద్రవరం వచ్చాడని పోలీసులు చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. మైనార్టీల్లో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సిఎం పుష్కరాల్లో ప్రకటించిన అఖండ గోదావరి ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరయ్యాయా? మంజూరైతే ఆ నిధులు ఏమైయ్యాయని ప్రశ్నించారు. మన్యంలోని చింతూరు, రాజవొమ్మంగి ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం పోరాడుతుందని చెప్పారు. ప్రత్యేక డిఎస్‌సిని ప్రకటించకపోతే ఐటిడిఎలను ముట్టడిస్తామన్నారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో 10 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. సీరియస్ కేసులను రంపచోడవరం, రాజమహేంద్రవరం, కాకినాడలకు తరిస్తున్నారని చెప్పారు. రాజమహేంద్రవరంలో కూడా తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల కాకినాడకు కేసులన్నీ రిఫర్ చేస్తున్నారన్నారు. రాజమహేంద్ర ‍వరం ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. పుష్కరాలకు వేసిన రోడ్లన్నీ పాడయ్యా యన్నారు. రోడ్లలో డొల్లతనం బయటపడుతోందన్నారు. నగరంలోని ఇందిరా స్వరూప్ నగర్ పుంత ప్రాంతంలోని పేదల ఇళ్లు తొలగించేం దుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలను తప్పుబట్టారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మేయర్, కార్పొరేటర్ల మధ్య సఖ్యత లేదన్నారు. కార్పొరేషన్‌లో పాలన అస్తవ్యస్థంగా ఉందని విమర్శించారు. భవిష్యత్‌లో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఎస్ఎస్.మూర్తి, పోలిన వెంకటేశ్వరరావు, తులసి, ఎన్.భీమేశ్వరరావు, పవన్, బి.రాజులోవ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తేనే విజయాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలుగు ప్రిన్సెస్ పోటీల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తొలుత బదిర, మానసిక వికలాంగులైన విద్యార్థులతో ర్యాంపు వాక్ నిర్వహించారు. వారితో సెల్ఫీలు దిగారు. అనంతరం ఆమె మాట్లాడారు. మిస్‌వరల్డ్ ఆస్ట్రేలియా కోసం తాను నాలుగుసార్లు ప్రయత్నించి, ఐదోసారి విజయం సాధించగలిగానని చెప్పారు. పిల్లలకు చిన్న వయసు నుంచే పలు అంశాల్లో శిక్షణ ఇవ్వడం వల్ల వారు మరింత ఉన్నతస్థితికి చేరే అవకాశం కలుగుతుందన్నారు. పిల్లల సంక్షేమానికి అండగా ఉంటానని ప్రకటించారు. 650 మంది విద్యార్థులను కాకినాడలో కలుసుకోగలిగానని తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలంటే ఎంతో ఇష్టమని చెప్పారు. అవకాశం వస్తే మరోసారి కాకినాడకు వస్తానని తెలిపారు. కాకినాడ కాజాను తొలిసారి రుచి చూశానని చెప్పారు. విద్యార్థులంతా తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేందుకు కష్టపడి చదువుకోవాలన్నారు. అనంతరం తెలుగు ప్రిన్సెస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన తాడిపర్తి అపర్ణకు మెమొంటోను బహూకరించారు. ఫస్ట్ రన్నరప్‌గా ఉండమట్ల సంజన, సెకండ్ రన్నరప్‌గా సాయిశ్రేష్ట ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రిన్సెస్ సిఇఒ శిరీష, యాంకర్ విజె రాఖీ, ప్రోగ్రామ్ కన్వీనర్ నీరజ్, ఎస్.సిద్ధిరెడ్డి, ఉమారెడ్డి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

జెసి కోర్టులోనూ తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారని కేసు వేయించారు. దీనిపై జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్క్రూట్నీ కమిటీ విచారణ ప్రారంభించింది. శిరోముండనం కేసు విచారణ పూర్తయి తీర్పు వెలువడే సమయంలో ఈ ఘటన ద్వారా తీర్పును వాయిదా వేయించగలిగారు. జాయింట్ కలెక్టర్ నిందితులను విచారించకుండా ఇప్పటికే రెండు వాయిదాలు వేశారు. తిరిగి ఈ నెల 20వ తేదీకి విచారణను వాయిదా వేశారు. బాధితులు ఎస్‌సి కాదని ఫిర్యాదు చేసిన వారు సరైన ధృపత్రాలు తీసుకురాకపోగా వాయిదాలు కోరడంతో జెసి వారికి అనుమతి ఇవ్వడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

జెసికి ఆ అధికారం లేదు

అయినాపురపు సూర్యనారాయణ, ఆర్‌పిఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

కుల ధృవీకరణలో తనిఖీ చేసే అధికారం జెసికి లేదు. కుమారి మాధురీ పాటిల్ కేసులో 2011 అక్టోబర్ 11న సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం జెసికి ఆ అధికారం లేదు. ఇది సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే. ఇవన్నీ కేసును నీరుగార్చడానికే. ఇప్పటికైనా జెసి స్క్రూట్నీ కమిటీ చైర్మన్ కాదని గ్రహించాలి.

ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం

అయితాబత్తుల రామేశ్వరరావు, యునైటెడ్ ఎస్‌సి, ఎస్‌టి ఫోరం గౌరవాధ్యక్షులు

బాధితులను విచారణకు పిలిచిన గంటల తరబడి వారిని పిలవకుండా జెసి వ్యవహరిస్తున్నారు. దీన్ని తాము ఖండిస్తున్నాం. ఈ కేసు వ్యవహారంలో దళిత బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - కాకినాడ

గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పనిప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో ప్రముఖ వ్యక్తులుగా ఉన్నవారు యువతలకు భ్రమలు కల్పించి ఉద్యోగాలు ఇప్పిస్తామని లైంగిక దాడులకు పాల్పడుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయన్నారు. బాబాలు, స్వామీజీలు, రాజకీయ నాయకులు , మంత్రులు అనే తేడా లేకుండా విద్యార్థినిలు, మహిళలపై ధాడులు పెరిగిపోయాని తెలిపారు. యువతి ఇచ్చిన సాక్షాదారాల మేరకు ఆమెకు న్యాయం చేయాలన్నారు. లేకుంటే మహిళా సంఘాలను కలుపుకుని ఆందోళన నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కో- కన్వీనర్ కె.సుబ్బరావమ్మ, కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి, దయా రమాదేవి పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయకుంటే ఉద్యమమే...

(మొదటిపేజీ తరువాయి)

ఎంత కేటాయించారో, ఎంత ఖర్చు చేశారో, దేనికి ఖర్చుచేశారో, ఎంతమందికి ఉపాధి కల్పించారో కూడా తెలియనది పలువురు బృందం వద్ద వాపోయారు. ఇంజేటి సత్యవతి మాట్లాడుతూ ఒఎన్‌జిసి తవ్వకాలతో గ్రామం మొత్తం కలుషితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రోడ్లు నిర్మిస్తామని, ఇంటింటికి తాగునీటి సదుపాయం కల్పిస్తామని హామీలు ఇచ్చారే తప్ప అమలు మాత్రం చేయలేదన్నారు. ఓడలరేవులో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు. రోగులను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఓడలేవులో దశాబ్ధాలు తరబడి ఒఎన్‌జిసి సంస్థ కార్యకలాపాలు సాగిస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తుందన్నారు. కాని గ్రామసమస్యలను మాత్రం పట్టించుకోవట్లేదన్నారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అనేక మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. 18 సమస్యల పరిష్కారానికి ఒఎన్‌జిసి అధికారులు హామీ ఇచ్చింది. ఇప్పటివరకు ఒక్కటి,రెండు తప్ప మిగిలిన హామీలన్నీ గాలికి వదిలేసారని , అందువలనే 17 రోజులనుంచి రిలే నిరాహారదీక్ష చేపట్టామని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ధీక్షా శిభిరం వాద్ద సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాలను ముక్కలు చేయవద్దు, ఐఖ్యంగా ఉందాం, సమస్య పరిష్కారానికి పాటుపడడానికి తమ వంతు ఎటువంటి సహాయ సహకారాలను అందించేందుకు సిద్దంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్, సిపియం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మోర్తా రాజశేఖర్, సిపియం అమలాపురం కార్యదర్శి కె వెంకటేశ్వరరావు, పి వసంతకుమార్, జి దుర్గా ప్రసాద్, ఐధ్వా నాయకురాలు టి నాగవరలక్ష్మి, జంగా బాబూరావు, వి దొరబాబు, బి శ్రీను పాల్గొన్నారు.

అమలాపురంలో రౌండ్‌టేబుల్ సమావేశం



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

అల్లవరం మండలంలో ఓడలరేవు గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. ఓడలరేవు గ్రామస్తుల పోరాటానికి మద్దతుగా సిపిఎం ఆధ్వర్యాన అమలాపురం బుద్ధవిహార్‌లో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. ఓడలరేవుకు ఒఎన్‌జిసి ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాల న్నారు. గ్రామంలో టెర్మినల్ నిర్మాణంలో రూ.80 కోట్లు అవినీతి చోటుచేసుకుందని స్థానిక ఎంపీ ప్రకటించారన్నారు. దీనిపై వెంటనే విచారణ జరిపించాలన్నారు. సిఎస్ఆర్ ఫండ్లను కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని ఒఎన్‌జిసి చెబుతుందని, వీటిని ఎలా ఖర్చుచేశారో చెప్పాలన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోకపోతే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. జెవివి నాయ కులు ఇఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోనసీమలో చమురు, గ్యాస్ తవ్వకాల వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతింటోందని చెప్పారు. ఒఎన్‌జిసి కార్యకలాపాలతో కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్నా గ్రామాలను పట్టించుకోవట్లేదని విమర్శించారు. సిపిఐ నాయకులు సత్తిబాబు మాట్లాడుతూ ఒఎన్‌జిసి అధికారులు ఇప్పటికైనా ఓడలరేవు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కాకినాడ జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్, నాయకులు కారెం వెంకటేశ్వరరావు, కె.రాఘవమ్మ, రాజశేఖర్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ప్రజా ఉత్సవాలు

ప్రజాశక్తి - యానాం, తాళ్లరేవు

యానాం 16వ ప్రజా ఉత్సవాలు అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభమయ్యాయి. యానాం జిఎంసి బాలయోగి క్రీడాప్రాంగణంలో ఈ ఉత్సవాలను పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి ప్రారంభించారు. అనంతరం మంత్రి మల్లాడి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో సిఎం మాట్లాడారు. మల్లాడి యానాం, పుదుచ్చేరికి మాత్రమే పరిమితమవ్వకూడదని, ఆయన ఢిల్లీ రావాలని అన్నారు. దేశంలోని 17 చిన్న రాష్ట్రాల్లో పుదుచ్చేరికి వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో మూడు అవార్డులు వచ్చాయన్నారు. అనంతరం ప్రముఖ గాయకులు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీ దర్శకులు సుకుమార్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. అలాగే 19వ ఫలపుష్ప ప్రదర్శనను సిఎం ప్రారంభించారు. ప్రదర్శనలో ఉంచిన పూలు, పండ్ల మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా ఉత్సవాల్లో పుదుచ్చేరి సంక్షేమ శాఖ మంత్రి కందసామి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అశ్వనీకుమార్, ప్రభుత్వ ఆరోగ్యశాఖ కార్యదర్శి కందవేలు తదితరులు పాల్గొన్నారు.

ధరల సమాచారం

కూరగాయల ధరలు (రైతు బజార్ నిన్నటివి)

కూరగాయలు	(కిలో రూ.	కూరగాయలు	(కిలో రూ.)
టమాటా	34	ఉల్లిపాయలు	25
వంకాయ	14	బంగాళాదుంప	11
వంకాయ(దొమ్మేరు)	14	చేమ, కంద	22, 20
వంకాయ(గులాబి)	12	అల్లం	32
పచ్చిమిర్చి	24	బొబ్బర్లు	24
బెండ	22	పొట్లకాయ	12
కాకరకాయ	22	ఆనబకాయ	10
బీరకాయ	18	అరిటికాయ	5
దొండకాయ	18	దోసకాయ	8
కాలీప్లవర్	-	కీరదోస	-
క్యాబేజీ	30	పెండలం	28
క్యారెట్	28	బీన్స్‌కాయ-గింజలు	64
చిక్కుళ్లు	32	క్యాప్సికమ్	64
గోరుచిక్కుళ్లు	34	చిలకడదుంప	17
		బఠాణి	26
		బీట్‌రూట్	48

నిత్యావసరాల ధరలు కిలో (రూ.)

కందిపప్పు	70
పెసరపప్పు	80
సెనగపప్పు	85
మినపప్పు	76
ఇడ్లీ రవ్వ	26
మైదా	30
బన్సీనూక	34
పెసలు	30
వెల్లుల్లి	100
పంచదార	42
బెల్లం	52
జీలకర్ర	125
ఆవాలు	45-50
గోకవరం చింతపండు	110
పువ్వు చింతపండు	96
ఎండుమిర్చి	100
వేరుసెనగుళ్లు	110

బియ్యం	50కిలోలు (రూ.)
పిఎల్.మసూరి	1500-1600
సోనామసూరి	1600-2000
కర్నూలు సోనా	1650-2000
బిపిటి	2100-2200
స్టీమ్ సోనా	1350-1600
కళ్యాణి	2700-2900

నూనెలు	కిలో(రూ.)
సన్‌ఫ్లవర్	80
వనస్పతి	66-78
వేరుశనగ	115
గానుగ నూనె	186
పామాయిల్	62
సోయాబీన్	75-80
రైస్‌బ్రాన్ ఆయిల్	65-80

బంగారం

24 క్యారెట్లు (10 గ్రా) 30,850

వెండి (కిలో) 38,575

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి క్వింటాళ్లలో	ధర (నిన్నటి) (రూ॥లలో)
కొత్త కొబ్బరి	10,000
రెండో రకం	
కురిడీ గండేరా (పాత)	11,500
గటగట (పాత)	7,500
గండేరా (కొత్త)	11,000
గటగట (కొత్త)	7,000
నీటికాయ(వెయ్యింటికి)	
పాత(ముక్కుడు)కాయ	10,000- 10,500
కొత్త(పచ్చి)కాయ	10,000- 11,500
కొబ్బరినూనె మార్కెట్	
15 కిలోలకు	2,100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కంటికి (నిన్నటివి)

రకం	గరిష్టం రూ.	కనిష్టం రూ.
కర్పూర	350	200
చక్రకేళి (తెలుపు)	350	150
చక్రకేళి (ఎరుపు)	500	300
అమృతపాణి	340	250
భుషావళి (పచ్చ)	250	100
దేశవాళి (కూర అరటి)	300	100

అనపర్తి నాన్‌వెజ్ రూ.కిలో

ఫారం	రూ.90
రిటైల్ లైవ్	రూ. 105
బ్రాయిలర్	రూ.147
స్కిన్‌లెస్	రూ.173
కోడిగుడ్డు(రైతు ధర)	రూ.3.96
మటన్	రూ.420
చేప	రూ.150

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్స్ (కిలో ఒక్కటింకి రూ.లలో) నిన్నటివి

20 కౌంట్ - 680	42 కౌంట్ - 380	51-60 - 340
25 కౌంట్ - 500	43- 45 - 380	63-70 - 300
30 కౌంట్ - 440	46-47 - 370	73-80 - 290
32 కౌంట్ - 420	50 కౌంట్ - 360	83-90- 270
40 కౌంట్ - 410		93-100 - 240

నేటి సినిమా

కాకినాడ : తిరుమల : జుమాంజి **వీర్ కమల్ :** 2కంట్రీస్ **ఆనంద్ :** 2కంట్రీస్, **అంజని :** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్ :** ఒక్క క్షణం, **గీత్ :** జుమాంజి (మార్నింగ్ షో, మ్యాట్నీ) టైగర్ జిందాహై (ఫస్ట్ షో, సెకండ్‌షో) **దేవీస్క్రీన్ 1 :** ఎంసిఎ, **దేవీస్క్రీన్ 2 :** ఆక్సిజన్, **దేవీ స్క్రీన్ -3** 2కంట్రీస్ **శ్రీప్రియ :** ఎంసిఎ **పద్మప్రియ:** హలో **సిఅండ్‌సి-1** ఎంసిఎ, **సిఅండ్‌సి-2 :** హలో, **లక్ష్మి:** ఒక్కక్షణం, **సత్యగౌరి :** గృహం

రాజమహేంద్రవరం :- శ్యామల : రాజా ది గ్రేట్, **కుమారి :** ఎంసిఎ, **అనుశ్రీ సినిమాస్ :** మళ్లీరావా, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశీ :** మళ్లీ రావా..., **మేనక :** జుమాంజి, **స్వామి :** హలో, **అశోక :** ఎంసిఎ, **గీతాఅప్సర :** ఎంసిఎ, **శివజ్యోతి :** 2కంట్రీస్, **నాగదేవి :** జవాన్ **సూర్యాప్యాలెస్ :** ఒక్కక్షణం, **సూర్యామినీ :** జుమాంజి, **రాజా :** ఎంసిఎ **విఎస్‌మహోల్ :** ఎంసిఎ, **ధవళేశ్వరం : మురళీ కృష్ణ :** 2కంట్రీస్

అమలాపురం : వెంకట పద్మావతి సినీ ఫ్లెక్స్ (వి.పి.సి) (స్కీన్1) : ఎంసిఎ కంట్రీస్, **(స్కీన్2)** జవాన్ **శ్రీ వెంకటరమణ (ఎసి) :** 2కంట్రీస్ **వెంకటరామ (ఎసి) :** జుమాంజి, **శేఖర్ (ఎసి) (స్కీన్1 :** హలో, **స్కీన్ 2 :** ప్రోజెక్ట్-2, **రమా(ఎసి) :** ఒక్కక్షణం, **శ్రీగణపతి :** ఆక్సిజన్

రంపచోడవరం లలితా : ఎంసిఎ, **చింతూరు : ఓం నవయుగ టాకీస్** ఎంసిఎ, **రాజవొమ్మంగి : శ్రీవెంకటేశ్వర :** ఆక్సిజన్

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సంక్రాంతికి పండుగల ముసుగులో కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ బి.రామకృష్ణ హెచ్చరించారు. కోడిపందేలపై హైకోర్టు సీరియస్ అయిన సందర్భంలో శనివారం ఎస్ఐ రామకృష్ణ మండలంలోని పలు కీలక గ్రామాల్లో పర్యటించి సర్పంచ్‌లతోనూ, అనుమానితులతోనూ మాట్లాడారు. అమలాపురం డివిజన్‌లో మార్చి 31వ తేదీ వరకూ సెక్షన్ 30 అమల్లో ఉంటుందన్నారు. కోడిపందేలు నిర్వహించే స్థలాలను ముందస్తుగా గుర్తించి ఆ స్థలాల యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు. కోడి కత్తులు తయారుచేసేవారిపైనా పందేలు పాత నేరస్తులపైనా, ముందస్తుగా బైండోవర్‌కేసులు నమోదు చేస్తున్నామన్నారు. పందేల నియంత్రణకు యాక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కమిటీలో ఎస్ఐతో పాటు తహశీల్దార్, జీవకారుణ్య ప్రతినిధి, వీడియోగ్రాఫర్, ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. కోడిపందేలు ఎందుకు నిర్వహిచకూడదో అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, కరపత్రాలతోపాటు మైక్ ప్రచారం చేస్తామన్నారు.



కోడిపందేలు నిర్వహించరాదంటూ వివరిస్తున్న ఎస్ఐ రామకృష్ణ



అంబాజీపేట గంగలకుర్రులో కోడిపందేలపై హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన పోలీసులు

అంబాజీపేట : సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అంబాజీపేట ఎస్ఐ పి.వీరబాబు అన్నారు. దీనికి సంబంధించిన ఫ్లెక్సీని గంగలకుర్రులో శనివారం ఏర్పాటు చేశారు ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి ప్రభల ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలని కమిటీలకు సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ సిహెచ్.చిరంజీవి, హోమ్ గార్డ్ నాగరాజు ఉన్నారు.

జల్లగుంట గ్రామస్తుల దీక్షలు విరమణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

రెండురోజులుగా అక్రమ ఆక్వాసాగును అరికట్టాలంటూ చెయ్యేరు పంచాయతీ కార్యాలయం వద్ద జల్లగుంట గ్రామస్తులు చేసట్టిన రిలే నిరాహారదీక్షలో ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు హామీతో శనివారం విరమించారు. తమ గ్రామాన్ని ఆనుకుని ఆక్రమంగా తవ్విన ఆక్వా చెరువులను నియంత్రించాలని కొన్నేళ్లుగా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. నిరాహారదీక్షలు చేపట్టిన నేపథ్యంలో ఈనెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన చెయ్యేరు గున్నేపల్లిలో ఉండడంతో అధికార యంత్రాంగం కదిలింది. ఈ చర్చల్లో ఎంపిటిసి సభ్యులు సుబ్బరాజు, సురేష్, తహశీల్ధార్ రమేష్, ఎస్ఐ దుర్గాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన 'ఆప్తా' సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని వీరవల్లిపాలెంలో ముద్ర గెడ నాగయ్య జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడురోజులు పాటు అమెరికన్ ప్రొగ్రసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు శనివారం ముగిశాయి. ప్రథమస్థానంలో వీరవల్లి పాలెం టీమ్, ద్వితీయ స్థానం గొల్లవిల్లిటీమ్ నిలిచారు. విజేతలకు ఆప్తా డైరెక్టర్ ఆమెరికా నివాసులు లక్ష్మీప్రశాంతి దంపతులు బహుమతులను అందజేశారు.

'పచ్చ'చొక్కాలకే ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

అర్హులను పక్కనపెట్టి పచ్చచొక్కాలకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ తెలిపారు. వైసిపి మండల అధ్యక్షులు బద్రి బాబ్జి ఆధ్వర్యాన శనివారం చినగాడవిల్లిలో వైసిపి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వరూప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపిపి సత్తిరాజు, మండలపార్టీ కార్యదర్శి పినిపే జయరాజు పాల్గొన్నారు.

జన్మభూమిపై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - కొత్తపేట

జన్మభూమి మాఊరు కార్యక్రమంపై విద్యార్థులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కోలా వెంకటేశ్వరరావు అధ్వర్యాన విద్యార్థులు పినిపేవారిపేట, సమితిరోడ్డు, సంత ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బొక్కా సింహాద్రి, సిహెచ్.నరసింహం సత్యనారాయణ, ముధురి పాల్గొన్నారు.

వెంకన్న ఆలయానికి యాత్రికుల తాకిడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి యాత్రికులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసింది. వారికి ఎటువంటి ఇబ్బందీ తలెత్తకుండా ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఇఒ సత్యనారాయణరాజు ఏర్పాట్లు పూర్తిచేసి పర్యవేక్షించారు.

18వ రోజుకు ఓడలరేవు గ్రామస్తుల రిలే దీక్షలు

ప్రజాశక్తి - అల్లవరం

ఓడలరేవు పంచాయతీ వద్ద ఓఎన్‌జిసి గ్రామ అభివృద్ధికి అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా శనివారం రిలే నిరాహారదీక్షలు 18వ రోజుకు చేరుకున్నాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు దడాల సుబ్బారావు దీక్షా శిబిరాన్ని సందర్శించి నిరసన కారులతో మాట్లాడారు. హామీలు ఓఎన్‌జిసి తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ఎం.రాజశేఖర్, కారెం వెంకటేశ్వరరావు, పి.వసంతకుమార్, వరలక్ష్మీ, దుర్గాప్రసాద్ తెలిపారు.

నేడు రావులపాలెంలో 5కె రన్

ప్రజాశక్తి -రావులపాలెం

5 వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 5కె రన్ నిర్వహించామని సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి తెలిపారు. పంచాయతీ నుంచి ఊబలంక రోడ్డు వరకు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సిపిఎస్ రద్దుకు పోరాటం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

సిపిఎస్ రద్దు చేసేవరకూ పోరాటం చేస్తానని పశ్చిమ రాయలసీమ ఎంఎల్‌సి సత్తి నరసింహరెడ్డి అన్నారు. శనివారం ఎస్‌టియు మండలశాఖ కార్యకర్తలను మురమళ్లలో అభిమాన పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. సిపిఎస్ రద్దుకోసం మొట్టమెదటి సంతకం చేశానన్నారు. ప్రభుత్వం విద్యను కార్పొరేటీకరణ దిశగా కాకుండా సంక్షేమ దిశగా నడిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.వి.వి. సత్యనారాయణ, యు.వెంకట్రావు, జిల్లా మహిళా కార్యదర్శి మేరిగ్రేస్ బాలయోగి, సాకా బాలసుందరం, ప్రధాన కార్యదర్శి దంగుడు బియ్యం నారాయణరావు రామకృష్ణ, వెంకటేశ్వర రావు, రాంబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు బుద్ధి చెప్పాల్సిందే

ప్రజాశక్తి - కాట్రేనికోన

గడిచిన ఎన్నికల్లో సాధ్యంకాని మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడుకు మత్స్యకారులు రానున్న ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని మాజీ ఎంఎల్ఎ పెమ్మాడి వెంకట సతీష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన కందికుప్పలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. విశాఖపట్నంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మత్స్యకారులపట్ల దురుసుగా ప్రవర్తించడం సిగ్గు చేటన్నారు. మత్స్యకారులందరూ రానున్న ఎన్నికల్లో ఓటుద్వారా తగిన బుద్ధి చెబుతారని పొన్నాడ అన్నారు.



సుంకర పవిత్రను పరామర్శిస్తున్న పొన్నాడ

పవిత్ర కుటుంబానికి పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మాతృవియోగంతో బాధపడుతున్న సుంకర పవిత్ర కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్ఎ సతీష్‌కుమార్ శనివారం పరామర్శించారు. నడవపల్లిలో కాట్రేనికోన శివారు కొత్తపాలెంలో పవిత్ర స్వగ్రామానికి వెళ్లి ఆమె తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైస్ ఎంపిపి కాశి హనుమంతరావు, సోసైటి అధ్యక్షులు ఎడిద సుబ్బు, నాయకులు పాలెపు ధర్మారావు, ఒలేటి సతీష్, మల్లాడి రాజు, ఉన్నారు.

రూ. 40 లక్షలతో సిసి రోడ్లు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - అమలాపురం

టిడిపి ప్రభుత్వ హయాంలో గడిచిన మూడున్నరేళ్లలో అమలాపురం 22 వార్డుల్లో రూ.40 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పట్టణంలో ప్రధాన సమస్య అయిన డ్రెయినేజీ వ్యవస్థను శాశ్వత పరిష్కారానికి ముఖ్యమంత్రి రూ.9 కోట్లు మంజూరు చేశారన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.8.50 కోట్లు మంజూరు చేశారని త్వరలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎతో పాటు సీనియర్ అధికారి పాండా పాల్గొని మాట్లాడారు. రోడ్లు లేవని దరఖాస్తు చేస్తే వెంటనే సిసి రోడ్లు వేయిస్తామన్నారు. అర్హులైన వృద్ధులకు పెన్షన్‌లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వి.వి.ఎస్.బాపిరాజు, తహశీల్ధార్ బేబిజ్ఞానాంబ, మున్సిపల్ వైస్‌చైర్మన్ టిడిపి మండల అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్‌లు ఆశెట్టి ఆదిబాబు, వెలిగొట్ల రామ లక్ష్మణరావు, అబ్బిరెడ్డి చంటి, నవాజ్ బేగం, గంపల నాగలక్ష్మి, నెల్లి రిప్పన్, రామకృష్ణ పాల్గొన్నారు.

సరస్వతీ విద్యాలయంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లి సరస్వతీ విద్యాలయంలో శనివారం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమస్థానాన్ని, ఎం.మాలతీ, రెండోస్థానాన్ని, ఎన్.సుజాత, 3వ స్థానాన్ని ఎ.కుమారి, 4వ స్థానాన్ని జి.జానకి దక్కించుకోగా వారికి పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతికుమారి, డైరెక్టర్ ఎస్.వేణుగోపాల్ బహుమతులు అందించారు. న్యాయనిర్ణేతలుగా జెడ్‌పిటిసి. దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ సతీమణి రత్నకుమారి, విశ్రాంత హెచ్ఎం శింహంబట్ల సుబద్రాదేవి, మాగాపు ఉష వ్యవహరించారు.

విశాఖ డెయిరీ పండుగ నగదు పంపిణీ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విశాఖ డెయిరీ పరిధిలో గొల్లవిల్లి, సన్నవిల్లి, భీమనపల్లి, భట్లుపాలెం, పేరాయిచెర్వు, చల్లపల్లి గ్రామాల్లో రూ. 4.80 లక్షల నగదుని శనివారం పంపిణీ చేశారు. గొల్లవిల్లి విశాఖ డెయిరీ పాల సేకరణ కేంద్రంలో నగదు పంపిణీ చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ఆరిగెల నానాజీ, సొసైటీ గ్రూప్ లీడర్ వై.కె.బి.ఎస్.రామారావు, సొసైటీ అధ్యక్షులు గొలకోటి సత్తిరాజు, ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.రాము, సూపర్‌వైజర్ పి.హరిప్రసాద్, ఏజెంట్ సలాది రాజేశ్వరరావు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల కల్పనకే జాబ్‌మేళాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు జాబ్‌మేళాలు దోహదం చేస్తాయని ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. శనివారం అనాతవరంలోని ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో, కౌశల్ గోదావరి, వికాసాల ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన జాబ్‌మేళాను ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ జాబ్‌మేళా నుంచి 34 ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా తూర్పుగోదావరి జిల్లా నుంచి 1321 మంది యువకులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూ ద్వారా 667 మందిని ఎంపికచేసి నియామక పత్రాలను శివాజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ నానిరాజు, వికాస పీడీ వి.ఎన్.రావులతో పాటు మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, నగర పంచాయతీ చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి, ఎఎంసి చైర్మన్ గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, దాసరి నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

ప్రజాశక్తి - విలేకరులు

కోనసీమలో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పింఛన్లు, రేషన్‌కార్డులను అందజేశారు. **కొత్తపేట**లో బిళ్లకుర్రు సర్పంచ్ కందికట్ల సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ఆత్రేయపురం**లో కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. వద్దిపర్రు పంచాయతీ వద్ద సర్పంచ్ ఉప్పె కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌సి సత్యనారాయణరాజు, ఎంపిపి వాకలపూడి వెంకటకృష్ణారావు, ఎంపిడిఒ జె.ఝాన్సీ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం**లో ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి గ్రామాల్లో శనివారం సర్పంచ్‌లు పినిశెట్టి నర్శింహారావు, లంకే రామకృష్ణ వర్మల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, ఎఎంసి చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి. అల్లవరం డిసి చైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యనాయుడు ఉన్నారు. **రావులపాలెం**లోని రావులపాడు లక్ష్మీపోలవరం గ్రామాల్లో సర్పంచ్‌లు నెక్కంటి వెంకన్న, కడలి లచ్చన్నల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. **అయినవిల్లి**లో వీరవల్లిపాలెం సర్పంచ్ పచ్చిమాల బేబీకుమారి, అయినవిల్లి లంక సర్పంచ్ నక్కా వెంకట్రాంబ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపిపి సలాది పుల్లయ్య నాయుడు, జెడ్‌పిటిసి గంగుమళ్ల కాశీ అన్నపూర్ణ, తహశీల్దార్ పాల్గొన్నారు. **ఐ.పోలవరం** జి.వేమవరం, జి.మూలపాలెం గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు చోడిశెట్టి నాగదేవి పెమ్మాడి తులసీ మహేశ్వరి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సభల్లో ఎంపిపి ఇందుకూరి పద్మ కేశవరామరాజు, జెడ్‌పిటిసి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. **అల్లవరం**లో రెల్లుగడ్డ, తూర్పులంక, గోడిలంక గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. **ముమ్మిడివరం**లో నగర పంచాయతీ పరిధిలో 8, 10 వార్డులకు సంబంధించి బాలయోచి కాల్వాగట్టు ప్రాంతంలో నిర్వహించిన సభలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి పాల్గొన్నారు. **కాట్రేనికోన** నడవపల్లిలో కర్రి లక్ష్మీ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి. నాగిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



కొత్తపేటలో సీమంతాలు నిర్వహిస్తూ..



ప్రజాశక్తి
www.prajasakti.com
తూర్పు గోదావరి
ఆదివారం 7
జనవరి 2018

తలకెక్కిన స్టైల్

గ్రామీణ యువతలోనూ పెరుగుతున్న ఫ్యాషన్

యువతరం

ఫ్యాషన్ ప్రస్తుత తరుణంలో దూసుకెళ్తోంది. పట్టణాలు, నగరాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలనూ తాగుతోంది.. ఇప్పుడు గ్రామీణ యువతల్లోనూ ఫ్యాషన్ దూసుకెళ్తుంది. ముఖ్యంగా హెయిర్‌స్టైల్స్‌తో అందరినీ ఆకర్షించేలా చూస్తున్నారు. ఈ హెయిర్ స్టైల్స్‌కు కాస్త సినీ ప్రొఫెషనల్ స్టైల్స్‌పై యువత క్రేజ్ చూపిస్తోంది. నేటి యువత జుట్టును అందంగా అలంకరించుకునేందుకు రకరకాల స్టైల్స్‌ను అనుసరిస్తోంది. జుట్టును పలు విధాలుగా కత్తిరించుకునేవారు కొందరైతే వీటికి విభిన్నరీతిలో రంగులద్దేవారు మరికొందరు. యూత్ హెయిర్‌స్టైల్‌పై పాశర్లపూడి కొండాలమ్మ చింతకు చెందిన పసలపూడి సత్తిబాబు హెయిర్ కలర్, హెయిర్ కేర్, హెయిర్ సాఫ్టెనింగ్ ట్రెండ్స్ గురించి చెప్పిన వివరాలు ఈ వారం యువతరంలో...

ప్రజాశక్తి - మామిడికుదురు







విదేశీ స్టైల్స్, కలర్స్‌పై మోజు

ముఖ కవళికలు నుదుటి ఆకృతికి అనుగుణంగా హెయిర్‌ను తీర్చిదిద్దుకోవడం ఓపనైతే వాటికి రంగువేసి అందంగా అలకరించుకోవడం మరోపని. జుట్టు మెరిస్తేనే కాదండోయ్ నల్లటి నిగనిగలాడే వెంట్రుకలకు ఇష్టమైన రకాల రంగులు వేసుకోవడం అలవాటుగా మారింది. అందులోభాగంగా విదేశీ స్టైల్స్‌పై ఎక్కువగా మోజు చూపుతున్నారు. కాపర్, శాండిల్, బ్లూ, గ్రీన్, బ్రీవున్, పింక్, సిల్వర్‌కలర్ వంటి వాటిని యువత ఇష్టంగా వాడుతున్నారు. అపరిచితుడు, శివాజీ, రోబో, దేశముదురు, మున్నా, ఆర్య లాంటి తదితర తెలుగు సినిమాల్లో ఫిల్మ్‌స్టార్స్‌ను చూసి ఆకర్షితులై హీరోలు వేసుకున్న కొత్తకొత్త హెయిర్ స్టైల్స్‌ను ఫాలో అవుతున్నారు. హెయిర్ స్టైల్స్‌లో కొందరికి కర్లింగ్ హెయిర్ ఉంటే మరికొందరికి స్ట్రైట్ హెయిర్ ఉంటుంది. సహజ సిద్ధమైన హెయిర్‌ను ఇష్టపడేవారు ఉన్నారు.

అలా కాకుండా నిటారుగా ఉన్న జుట్టును వంకీలు తిప్పుకొనే వారు ఉన్నారు.



కటింగ్ చేస్తున్న సత్తిబాబు

సహజసిద్ధమైన జుట్టుపైనే క్రేజ్

లేటెస్ట్ పద్ధతులు అంతగా ఇష్టపడని యువతలో ఎక్కువ శాతం మంది సహజమైన జుట్టుకు తాము మోజుపడే బ్రౌన్, గ్రే, క్రీమ్ వంటి రంగులు వేసుకుని కొత్తదనాన్ని ప్రదరిస్తున్నారు. జుట్టు తెల్లబడిన వారు పార్టీలకు, ఫంక్షన్‌లకు ఒక్కోసారి ఒక్కో రంగు వేసుకునే వారున్నారు. జుట్టు మెరిసినవారు ఎక్కువగా నలుపురంగును ఇష్టపడతారు. నలుపులో మరీ పిచ్‌బ్లాక్‌ను ఎంచుకోకుండా సాధారణ నలుపును ఉపయోగించడం మంచిది. శరీర రంగునుబట్టి తలకు కలర్ వేసుకుంటే బావుంటుంది. చర్మవ్యాధులు ఉన్న వారు హెయిర్ కలర్‌కు దూరంగా ఉండడం మంచిది. రంగు వేసుకున్న తర్వాత ప్రతివారమూ షాంపు కండిషనర్‌ను ఉపయోగించాలి. ఇలా జాగ్రత్తలు పాటిస్తే జుట్టు రాలకపోవడమే కాకుండా మంచి నిగారింపుతో చూడముచ్చటగా ఉంటుంది.

మోహా వాక్ స్టైల్స్

మోహా వాక్ స్టైల్స్ ఈ మధ్యకాలంలో బాగా క్రేజీగా తయారైంది. తలకు రెండువైపులా జుట్టును బాగా తీసేసి మధ్యలో ఒక సన్నటిపాయను ఉంచుకోవడాన్ని మోహావాక్ స్టైల్స్ అంటారు. ధోని ఈ స్టైల్‌లో జుట్టును కత్తిరించుకోవడంతో కుర్రకారు దీనిపై ఆసక్తి చూపుతున్నారు.

గుండ్రటి ముఖానికి లేయర్స్ కటింగ్

ముఖం గుండ్రంగా ఉన్న వారు తమ జుట్టును అలలు, అలలుగా (లేయర్స్) కట్ చేయించుకుంటే బావుంటుంది. గెడ్డం దగ్గర వెడల్పుగా ఉన్న వారు ఫ్రంట్ ఫీదర్, ఫీదర్ హెయిర్ స్టైల్స్ చేయించుకొంటే మంచిది.

పొలంలో గడ్డిని తగులబెడితే భూసారం నిర్జీవమే..

ఎండుగడ్డిని నిల్వచేస్తే పశుగ్రాసంగా ఉపయోగం

దమ్ములో కలియదున్నితే ఎరువులు ఆదాయం

వ్యవసాయం



ఉషారాణి

ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న పెట్టుబడులు అధిగమించడానికి రైతులంతా యాంత్రీకరణపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కంబైన్ హార్వెస్టర్ పద్ధతిలో తక్కువ ఖర్చుతో పంటకోత, నూర్పిడి ఏకకాలంలో జరుగుతున్నా పశుగ్రాసం వృథా అవుతుంది. జిల్లావ్యాప్తంగా యంత్రాల వినియోగంతో 60 శాతంపై వరి చేల్లో వృథాగా ఉన్న గడ్డిని ఎక్కువశాతం తగులబెడుతున్నారు. ఈ విధానం మంచిదికాదని చెబుతున్నారు మామిడికుదురు వ్యవసాయాధికారి ఎస్.పి.వి.ఉషారాణి. ఎండుగడ్డి తగలబెడితే నష్టమే కాకుండా భూసారం నిర్జీవమౌతుందని చెప్పారు. ఎండుగడ్డిని నిల్వచేస్తే పశుగ్రాసం కొరత తీరుతుందని వివరించారు. ఆమె చెప్పిన పలు సూచనలు ఈ వారం వ్యవసాయంలో.....

ప్రజాశక్తి - మామిడికుదురు

పొలాల్లో గడ్డిని తగలబెడితే నష్టమే...


ఇటీవల యంత్రాలతో కోతలు కోయడం వల్ల గడ్డి పశుగ్రాసానికి పనికిరాకుండా పోతోంది. పొలాల్లో ఉన్న వృథాగడ్డిని రైతులు పొలాల్లోనే తగలబెడుతున్నారు. దీనివల్ల హానికరమైన సూక్ష్మజీవులతో పాటు, మొక్కల ఎదుగుదలను, ఉత్పత్తిని ప్రభావితం చేసే పోషకాలను అందించే సూక్ష్మజీవులు చనిపోతున్నాయి. దీనివల్ల భూసారం నిర్జీవంగా మారే అవకాశముంది. పంట ఎదుగుదలకు కీలకమైన నత్రజనిని అందించే 'అజటో బ్యాక్టరీ' వంటివి, భాస్వరాన్ని కరిగించే 'పాసోప బాక్టీరియా' వంటివి, పొటాష్‌ను అందించే 'పొటాషియా హెబలైజర్' తదితర సూక్ష్మ దాతువులు నశించే అవకాశముంది. ఈ నేపథ్యంలో పంట ఎదుగుదల కోసం ఎరువులను అధికంగా వాడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఎరువుల ఖర్చులు పెరిగినప్పటికీ ఆశించినంత దిగుబడులు పెరగవు. యంత్రాల ద్వారా మాసూళ్ల చేసిన ప్రతి పొలంలోనూ గడ్డికాల్చడం ద్వారా గాలి, కాలుష్యం పెరగడంతో పాటు పశుగ్రాసం కొరతేర్పడుతుంది. రైతులు ఈ అంశాలపై అవగాహన పెంచుకోవాల్సి ఉంది. పశు గ్రాసంగా ఎండుగడ్డి వినియోగించుకోవాలి.

దమ్ములో కలియదున్నడం ద్వారా పోషకాల పెంపు

గడ్డిని పోగుచేయడం కుదరని పక్షంలో 'హార్వెస్టర్'ల వలే స్ట్రా బేలర్'లను వినియోగించుకోవాలి. ఎండుగడ్డిని కట్టలుగా కట్టి నిల్వచేసుకోవాలి. పశుగ్రాసంగా వినియోగించుకోవాలి. లేనిపక్షంలో నీరు పెట్టి ఎక్కువ సమయం ఎండుగడ్డి నీటిలో నానేలా చేసుకోవాలి. తొలి, తదుపరి ఎకరాకు రెండు బస్తాల ఎస్ఎస్‌పి, పది, పదిహేను కేజీల యూరియా జల్లుకోవాలి. 15, 20 రోజుల సమయం ఆగి దమ్ము చేసుకుంటే గడ్డి పూర్తిగా నేలలో కలిసిపోతుంది. ఈవిధంగా చేయడం ద్వారా పంటకు సేంద్రియ ఎరువు సమకూర్చినట్లు అవుతుంది. భూసారం పెరగడంతో పాటు సూక్ష్మజీవుల చర్యలు అధికమై పంట దిగుబడులు పెరుగుతాయి.

గడ్డిని పొలాల్లో కాల్చితే నష్టమే...

వృథా గడ్డిని పొలాల్లో కాల్చితే నష్టమే మిగులుతుంది. కాబట్టి ఎండుగడ్డిని బేలర్‌తో కట్టలు కట్టించుకుని పశుగ్రాసంగా వినియోగించుకుని లబ్ధిపొందాలని వ్యవసాయాధికారి ఉషారాణి రైతులకు సూచించారు.



ఎండుగడ్డిని పొలాల్లో వృథాగా మండిస్తున్న చేలు

విరిసిన షో యగం..

కనువిందు చేస్తున్న ఫలపుష్ప ప్రదర్శన అలరించిన నృత్యాలు

యానాంలో ఏర్పాటు చేసిన ఫలపుష్ప ప్రదర్శన అదిరింది. రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మొక్కలు, పండ్ల మొక్కలు కనువిందు చేశాయి. ద్రాక్షపళ్లతో తయారు చేసిన జోడెడ్ల బండి నమూనా, కాకర కాయలతో తయారు చేసిన డైనోసార్ నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గౌతమబుద్ధుడు, డ్యాన్సింగ్ డాల్ ఆకట్టుకున్నాయి. ప్రజాఉత్సవాల్లో భాగంగా ఘంటసాల కోడలు పార్వతీరవి ప్రదర్శించిన భరత నాట్యం, ఒడిశా కళాకారులు శాస్త్రీయ నృత్య ప్రదర్శన, అక్తర్ మ్యాజిక్‌షో, షాడో డ్యాన్స్, హార్ట్ స్టెప్పర్స్ విశాఖ పట్నం వారి డ్యాన్స్ ప్రదర్శన, ఆఫ్రికన్ సఫారీ కోబ్రా డ్యాన్స్ ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి - యానాం



ద్రాక్షపళ్లతో చేసిన జోడెద్లు



అదరగొట్టిన కళాకారులు శాస్త్రీయ నృత్య ప్రదర్శన



కా(కే)కర డైనోసార్



గౌతమ బుద్ధుడు







పూలతో అలంకరించిన డ్యాన్సింగ్ డాల్



ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల పళ్లు



ప్రదర్శనలో ఉంచిన కూరగాయలు



ప్రదర్శనలో ఉంచిన మొక్కలు



పూలతో అలకరించిన వీణ

సామాన్యులకు అందుబాటు ధరల్లో రామచంద్రబ్రదర్స్ ఫర్నీచర్

వాణిజ్య గోదావరి

ప్రజాశక్తి - కాకినాడ

సామాన్యులకు అందుబాటు ధరల్లో రామచంద్రబ్రదర్స్ ఫర్నిచర్ నాణ్యమైన వస్తువులు అందిస్తుందని యజమాని శ్రీరామ్ చెబుతున్నారు. ఫర్నీచర్ షోరూమ్‌లో ఉన్న వస్తువులు, ఆఫర్ల గురించి ఆయన వివరిస్తూ...

స్థానిక మెయిన్ రోడ్డు అపోలో హాస్పటల్ పక్కన రామచంద్రబ్రదర్స్ షోరూమ్ రెండేళ్ల క్రితం ప్రారంభమైంది. అప్పటి నుంచి ప్రజల ఆధారభిమానాలు పొందుతోంది. అంతేకాకుండా రాజమండ్రి, గుంటూరులోనూ ఈ రామచంద్రబ్రదర్స్ ఫర్నిచర్ బ్రాంచిలు ఉన్నాయి. అన్నిచోట్లా వీరికి ప్రజల నుంచి ఆదరాభిమానాలు దక్కుతున్నాయి. నాణ్యమైన మన్నికైన వస్తువులను వినియోగదారుల అభిరుచి మేరకు తయారుచేసి ఇస్తామని చెబుతున్నారు. ఈ దుకాణాల్లో దొరికే వస్తువులకు బజాజ్ ఫైనాన్స్ సౌకర్యమూ ఉంది. డబుల్ కాట్స్, డైనింగ్ సైట్స్, సోఫాసెట్స్, ఆఫీస్ ఫర్నిచర్, బీరువాలు, టి.వి.స్టాండ్‌లు, దివాన్‌కాట్స్ వంటి వివిధ రకాల మోడల్స్ ఈ దుకాణంలో లభ్యమౌతాయి. ఇవికాకుండా వినియోగదారుడు కోరిన డిజైన్, మోడల్ ప్రకారం తయారుచేసి ఇస్తారు. ఇక్కడ ఏ వస్తువైనా హోల్‌సేల్ ధరలకే రిటైల్ అమ్మకాలు ఉన్నాయని చెబుతున్నారు. 6x4 మంచం, పరుపు, రెండు పిల్లోలు, ఒక బీరువా రూ. 22,500కే అందిస్తున్నారు. అంతేగాక 6x6 మంచం, పరుపు, రెండు పిల్లోస్ రూ.24,500కి అందిస్తున్నారు. త్రీప్లస్ వన్ ప్లస్ వన్ రెగ్లిన్ సోఫాసెట్ రూ.18,500కి అందిస్తున్నారు. గ్లాస్ డైనింగ్ టేబుల్ రూ.7,500 ఆఫర్‌పై ఇస్తున్నారు. ఇవికాకుండా మరిన్ని వస్తువులను హోల్‌సేల్ ధరలకే అమ్ముతూ అందరి ఆదరాభిమానాలు పొందుతున్నారు. పండుగ సందర్భంగా మరిన్ని మోడల్స్ తమ షోరూమ్‌లో ఉన్నాయని చెబుతున్నారు యజమాని శ్రీరామ్.



పుట్టినరోజు శుభాకాంక్షలు



పేరు : ఎన్.చిద్విలాస్
పుట్టినరోజు : 12-1-2011
తల్లిదండ్రులు : లత, శంకర్
కాకినాడ



పేరు : పెద్దిరెడ్డి ఆధ్యహ్రిషిక చిన్మయ్
పుట్టినరోజు : 8-1-2017
తల్లిదండ్రులు : సుధ, నాగేశ్వరరావు
ధర్మవరం, ప్రత్తిపాడు



పేరు : సరూప్య
పుట్టినరోజు : 3-1-2015
తల్లిదండ్రులు : సంధ్య, విశ్వేశ్వరరావు
అనపర్తి

మీ పదేళ్లలోపు చిన్నారి ఫొటో, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, ఊరు, మండలం పేరు రాసి మాకు పంపితే ప్రతి ఆదివారమూ టాబ్లాయిడ్ లో ఉచితంగా ప్రచురిస్తాం. మీరు ఫొటో పంపాల్సిన మెయిల్ ఐడి : happybirthdayeast@gmail.com లేదా మీకు సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో అందజేయవచ్చు.

పలుచోట్ల జన్మభూమి గ్రామసభలు

ప్రజాశక్తి - గోకవరం

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని గోకవరం మండల జన్మభూమి ప్రత్యేకాధికారి కె.చిట్టిబాబు అన్నారు. మండలంలోని రంపయర్రంపాలెం గ్రామంలో శనివారం జన్మభూమి మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కర్రి అరుణకుమారి శివరామకృష్ణ, అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా కె.చిట్టిబాబు, టిడిపి మండలాధ్యక్షులు దొడ్డ విజయ్,, జన్మభూమి స్పెషల్ అధికారి కె.చిట్టిబాబు, ఎంపిడిఒ ఎంవి.రమణారావు, తహాశీల్దార్ పివి.గోపాలకృష్ణ, టిడిపి మండలాధ్యక్షులు దొడ్డవిజయ్, పాఠశాల హెచ్ఎం కె.సత్యనారాయణ, ఎంఇఒ బి.గైరమ్మ, పంచాయతీ జెఇ ఉమాశంకర్, హౌసింగ్ ఎఇ తాతరావు, జన్మభూమి కమిటీ సభ్యులు తాటి రాంబాబు, ఉంగరాల రాము, తాటి అప్పలరాజు, అడబాల అబ్బులు, నారా ప్రసాద్, సత్యం పెద్దబ్బులు, నన్నం పాపరావు, కర్రి శివరామకృష్ణ, ఈది అశోక్, వెలుగు ఎపిఎం నాగార్జున, ఎఒ పద్మలత, కరెంట్ ఎఇ సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ సుబ్బలక్ష్మి, ఎపిఒ కృష్ణంరాజు పాల్గొన్నారు.

గోకవరం గ్రామంలో వెదురుపాక గ్రామపంచాయతీలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బొట్టా రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలం జన్మభూమి ఇన్‌చార్జి కె.చిట్టిబాబు, ఎంపిపి ఈది రత్నాజ్యోతి అశోక్ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు తాలపురెడ్డి శివగణేష్, బావాజీపేట ఎంపిపి స్కూల్ చైర్మన్ వీరోధి లక్ష్మి, కొప్పాకుల వెంకటేశ్వరావు మాట్లాడుతూ గ్రామంలో 10 మందికి రేషన్‌కార్డులు మొదటివిడత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ 5వ విడత జన్మభూమి అవుతున్నప్పటికీ కూడా కార్డులు రాలేదని చెప్పారు. ఎంపిపి స్కూల్ చైర్మన్ వీరోధి లక్ష్మి మాట్లాడుతూ భావాజీపేట ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో మంజూరైన వంటశాల కట్టి సంవత్సరం అయినప్పటికీ వాటికి ఇప్పటివరకు తలుపులు పెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి కె.చిట్టిబాబు, ఎంపిపి ఈది రత్నాజ్యోతి అశోక్, ఎంపిడిఒ ఎంవి.రమణరావు, తహాశీల్దార్ పివి.గోపాలకృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు అప్పలస్వామి పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం : స్థానిక 47వ వార్డు పరిధిలో శనివారం జరిగిన జన్మభూమి, మా ఊరు గ్రామసభలో ఇందిరాసత్యనగర్ పుంత వాసులు తమ బాధను వెళ్లబోసుకున్నారు. 44వ డివిజన్‌లో ఉదయం 11 గంటలకు జన్మభూమి జరుగుతుందని తెలపడంతో బాధితులు అక్కడికి వెళ్లారు. ముందుగానే 9.30కి ముగించుకుని వెళ్లిపోయారని తెలవడంతో వెంటనే 47వ డివిజన్‌లో జరుగుతున్న జన్మభూమి గ్రామసభ వద్దకు బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కొల్లివెలసి హారిక, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఎన్‌వి.శ్రీనివాస్‌తో కలిసి వెళ్లారు. వార్డు కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి అధ్యక్షతన జరుగుతున్న గ్రామసభలో ఎంఎల్‌ఎ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, మేయర్ పంతం రజనీశేషసాయి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, యర్రా వేణుగోపాలరాయుడు తదితరులు ఉన్నారు. బాధితులు సభ వద్దకు చేరుకుని వినతిపత్రం అందించారు.

కోరుకొండ : మండలంలోని శ్రీరంగపట్నం, కోటి, గాడాల, బూరుగుపూడి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎండిఒ మహేశ్వరరావు పాల్గొని వినతులు స్వీకరించారు. అన్ని వినతులు ఉగాదికి పరిష్కరిస్తామని తహాశీల్దార్ చెప్పారు. ప్రత్యేకాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ 8వ తేదీ సోమవారం కోరుకొండ, మధురపూడి, పశ్చిమగానుగూడెం, రాఘవపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

రాజమహేంద్రవరం కార్పొరేషన్ : స్థానిక 43వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీ మోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గుడా చైర్మన్ గన్నికృష్ణ, డిప్యూటీమేయర్ వాసిరెడ్డి రాంబాబు, కార్పొరేటర్ కె.వెంకట పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక 47వ వార్డులో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో మేయర్ పంతం రజనిశేషసాయి, సిటీ ఎంఎల్‌ఎ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, కమిషనర్ విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి ఆధ్వర్యంలో పింఛన్లు, రేషన్‌కార్డులు అందించారు.



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఉత్తమ సేవా సంస్థగా జియోన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక జియోన్ అంధుల పాఠశాల 2017 సంవత్సరానికి ఉత్తమ సేవా సంస్థగా ఎంపికైంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం లభించింది. లూయిస్ 209వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి పరిటాల సునిత, విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ ఎండి హెచ్.అరుణకుమార్ ద్వారా జియోన్ సంస్థ బోర్డు సభ్యులు ఎడిఎన్ఎస్.ప్రసాద్‌కి ప్రశంసా పత్రం అందించి సత్కరించారు. ఈ విషయాన్ని సంస్థ నిర్వాహకులు ఎంజెఎస్ రాజు(బెన్ను) ఓ ప్రకటనలో వివరించారు. కాగా కాకినాడలో విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ ఉద్యోగ మేళాలో 500మంది దరఖాస్తులు చేసుకుంటే, అందులో 12మందికి ఉద్యోగాలు లభించాయని, ఇందులో 8మంది జియోన్ విద్యార్థులే కావడం విశేషమని బెన్ను తెలిపారు.



జయంతి వేడుకల్లో యుటిఎఫ్ నాయకులు

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

ప్రజాశక్తి - గోకవరం

మండల కేంద్రం యుటిఎఫ్ శాఖలో యుటిఎఫ్ గోకవరం మండల మహిళా విభాగం అధ్యక్షులు బి.శ్రీలక్ష్మిభాయ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఇ.శ్రీమణి మాట్లాడుతూ మహిళల కోసం సావిత్రిబాయ్ పూలే చేసిన కృషిని ఇప్పుడు మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. సావిత్రిబాయ్ పూలే వేషధారణలో ఉన్న బాలికను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోకవరం యుటిఎఫ్ మండలాధ్యక్షులు ఎస్.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.గాంధీ, కోశాధికారి కె.నాగభూషణం, జిల్లా ఆడిటర్ ఆర్.హరినాధ్, ప్రధానోపాధ్యాయులు వి.భీమరాజు దొర, పి.జగన్మోహిని, ఎంఎస్.సుజాత, జి.స్వర్ణలత, ఎం.సురేఖ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

రైల్వే జిఎంను కలిసిన సత్యంబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ నగరానికి విచ్చేసిన సందర్భంగా ది రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, గౌరవ కార్యదర్శి గ్రంధి పిచ్చియ్య, కోశాధికారి దేవత సుధాకర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించారు.

నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం కార్పొరేషన్

వాటర్ హెడ్ వర్క్స్ నుంచి జడ్జి బంగ్లాకు వెళ్లే ప్రధాన పైపులైనుకు ఎల్‌బి స్టేడియం వద్ద లీకేకు అవ్వడంతో మరమ్మతులు చేపట్టనున్నారు. దీంతో 7వ తేదీ సాయంత్రం నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు కార్పొరేషన్ అధికారులు తెలిపారు. దీంతో 1, 2, 3, 4, 8, 9, 37, 38, 39, 40, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50 వార్డులకు నీరు సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. తిరిగి 8వ తేదీ ఉదయం యథావిధిగా నీరు సరఫరా అవుతుందని తెలిపారు.

ఆర్ట్స్ కళాశాల సాంకేతికంగా అభివృద్ధి

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం అర్బన్

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రభుత్వ యుజిసి, రూసా ఆర్థిక సహకారంతో సాంకేతికంగా అభివృద్ధి చేస్తున్నామని త్వరలోనే విశ్వవిద్యాలయ స్థాయిని పొందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ అన్నారు. కళాశాల దత్తత గ్రామాలైన గాడాల, కోలమూరు, కాతేరు, హుక్కుంపేట, పిడింగొయ్యి గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామాభివృద్ధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, రంగోలీ, ప్యాన్సీడ్రస్, నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంక్రాంతి ఆనంతరం గాడాలలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తామన్నారు. ఆర్ట్స్ కాలేజ్ 165 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందన్నారు. భారత మొదటి ఉప రాష్ట్రపతి, రెండో రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ లాంటి ఎంతో మంది మహనీయులు ఇక్కడ అధ్యాపకులుగా పనిచేశారన్నారు. ఈ నెల ఏడో తేదీన పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నామని, పూర్వ విద్యార్థులందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ తహాశీల్దార్ హుస్సేన్, ఎంపిపి బి.బాపూజీ, పిహెచ్‌సి వైద్యులు ఎం.లక్ష్మీనారాయణ, కళాశాల అధ్యాపకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎం రేడియోలో కమిషనర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం కార్పొరేషన్

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుక చర్యలు చేపడతున్న కమిషనర్ వి.విజయరామరాజు వివిధ పద్ధతుల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. దీనిలో భాగంగా ర్యాలీలు, మైకుల ద్వారా ప్రచారం చేపట్టిన విజయరామజు ఒకడుగు ముందుకు వేశారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఎఫ్ఎం రేడియోలో శ్రీనుమావ షో వద ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

యువజనోత్సవాల్లో విఎస్ఎం ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

జిల్లా యువజనోత్సవాల్లో విఎస్ఎం అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. క్రీడల్లోనూ, సాంస్కృతిక ప్రదర్శనల్లో రాణించారని ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వి కిరణ్‌కుమార్ తెలిపారు. కాకినాడ ఐడియల్ కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగిన సోలో డ్యాన్స్ పోటీల్లో బిఎస్‌సి ప్రథమ సంవత్సరం విద్యార్థి బి.సాయితేజ జిల్లాలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ తెలిపారు. బాలుర కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానం, బాలికల ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారన్నారు. కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన అభినందన సభలో అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్.మూర్తి, ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వి కిరణ్‌కుమార్, కల్చరల్ కన్వీనర్ భవాని, పీడీ చిక్కాల అంజిబాబు, కమిటీ సభ్యులు మల్లిక, రవీంద్ర, సుజాతలను అభినందించారు.

ఎంఆర్‌పిఎస్ సమావేశానికి తరలిన సీతానగరం మండల శాఖ

ప్రజాశక్తి - సీతానగరం

ఎస్‌సి వర్గీకరణపై మంద కృష్ణమాదిగ చేపట్టిన రిలే దీక్షలకు మద్దతుగా జిల్లాలో కాకినాడలో జరిగే సమావేశానికి అందరూ తరలిరావాలని రాజానగరం నియోజకవర్గ నాయకులు యార్లగడ్డ నరేష్ పిలుపునిచ్చారు. 23 ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా రిజర్వేషన్ ఫలాలను అందుకోలేకపోతున్నామన్నారు. మాలలు మినహా మిగిలిన బిసి, ఎస్‌టి, కాపు తదితర 59 సామాజిక తరగతుల వర్గీకరణపై మద్దతు పలుకుతున్నాయన్నారు. ఈ మేరకు కాకినాడలో జరిగే ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సమావేశానికి పలువురు నాయకులు హాజరవుతున్నారన్నారు. గతంలో వర్గీకరణ జరిగిన స్వల్ప కాలంలో 35వేల మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయని తెలిపారు

కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు

ప్రజాశక్తి - అనపర్తి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అనపర్తి ఎస్ఐ రజనీకుమర్ హెచ్చరించారు. శనివారం స్థానిక తహాశీల్దార్ ఆదినారాయణతో కలిసి గతంలో కోడిపందాలు నిర్వహించిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. పోలీస్, రెవెన్యూ, ఎన్‌జిఒ, వీడియోగ్రాఫర్‌లతో కలిసి ఒక కమిటీని న్యాయస్థానం ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో మండలంలోని కోడిపందాలు నిర్వహించిన స్థల యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కొప్పవరం శివారులో గతంలో కోడిపందేలు నిర్వహించిన ప్రాంతాన్ని పరిశీలించారు.

నేడు 5కె రన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 7న ఉదయం 6 గంటలకు నగరంలో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ సిఎం.సాయికాంత్‌వర్మ తెలిపారు. ఆయన ఛాంబర్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5కె రన్ ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి వైజంక్షన్, కంబాలచెరువు, దేవిచౌక్, గోకవరం బస్టాండ్, నగరపాలక సంస్థ కార్యాలయం మీదుగా పుష్కరఘాట్‌కు చేరుకుంటుందని తెలిపారు. 5కె రన్‌లో 9, 10 తరగతి విద్యార్థులు, కళాశాల విద్యార్థులు రెండువేల మందికి పైగా పాల్గొంటారని తెలిపారు. రన్‌లో పాల్గొన్న వారికి బహుమతులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్‌పి వైవి.రమణకుమార్, సిఐ జి.సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్ ఎన్‌విపి.సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, ఆర్ఐఒ టి.వెంకటేశ్వరరావు, డాక్టర్ రమేష్‌కిశోర్, డాక్టర్ కోమలి, డాక్టర్ లక్ష్మీపతి, విద్యాశాఖాధికారి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ డిప్యూటీ ఇంజినీర్ మృతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం కార్పొరేషన్

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలో డిప్యూటీ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వివి.రమణారావు గుండెపోటుతో మృతిచెందారు. ఆయన రెండేళ్లుగా ఇంజినీరింగ్ విభాగంలో డిఇగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో మంచిపేరు తెచ్చుకున్న ఆయన ఏలూరు కార్పొరేషన్ నుంచి బదిలీపై వచ్చారు. శుక్రవారం అస్వస్థతకు గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మేయర్ పంతం రజనిశేషసాయి, కమిషనర్ వి.విజయరామరాజు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ


రమేష్‌ను సత్కరిస్తున్న నాయకులు

కాకినాడలో వాణిజ్య వ్యాపార రంగాల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి, ఆయా రంగాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేగల రమేష్ తెలిపారు. స్థానిక ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులోని శుభం కాపు కల్యాణ మండపంలో శుక్రవారం కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో వాసిరెడ్డి ఏసుదాసు అధ్యక్షతన నిర్వహించిన సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాకినాడ నగర పరిధిలోని వ్యాపార వాణిజ్య రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు తనపై ఎంతో నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చెప్పారు. తనను ఘనంగా సత్కరించిన సంఘ కార్యవర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏసుదాసు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా సేవా రంగంలో ఉన్న దేగల రమేష్ సమాజ సేవకు అంకితమైన వ్యక్తిగా గుర్తింపు పొందా రన్నారు. ఈ కార్యక్రమంలో బసవా ప్రభాకరరావు, తుమ్మల శ్రీరామ్మూర్తి, పెదిరెడ్డి రవికిరణ్, డి.వీరభద్రరావు, సిహెచ్.కాశీ శ్వేశ్వరరావు, కె.వెంకటరత్నాలు పాల్గొన్నారు.

విద్యుత్‌తోనే రాష్ట్ర అభివృద్ధి : మంత్రి కళా

ప్రజాశక్తి - కాజులూరు


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

విద్యుత్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం కాజులూరు మండలంలోని ఆర్యవటంలో రూ.22.15 కోట్లతో నిర్మించే 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు కాజులూరులో రూ.5 కోట్లతో నిర్మించే అండర్‌గ్రౌండ్ డ్రెయినేజికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 1998 వరకూ విద్యుత్ పంపిణీకి తీవ్ర ఇబ్బందులు ఉండేవని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి మిగులు విద్యుత్ వచ్చేలా మార్చారన్నారు. దేశంలో విద్యుత్ నష్టాలు 19.5 శాతం ఉండగా రాష్ట్రంలో 4.5 శాతం మాత్రమే ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నిరాటంకంగా ఉంటే రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వచ్చి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ తోట త్రిమూర్తులు, ఆర్‌డిఒ రాజశేఖర్, ఎంపిపి కృష్ణారావు, జెడ్‌పిటిసి సూర్యప్రకాష్, విద్యుత్‌శాఖ ఎస్ఇలు బి.శ్యామ్‌ప్రసాద్, వి.కుమారస్వామి, ఎఇ కె శ్రీనివాస్, స్థానిక నాయకులు వంగా శ్రీనివాస్, యాళ్ళ బాబు పాల్గొన్నారు.

ఆదిత్య ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన శిబిరం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీడీ కళాశాలల అకడమిక్ కో-ఆర్డినేటర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆదేశాల మేరకు అచ్చంపేట, బ్రహ్మానందపురం, కొప్పవరం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అచ్చంపేట పంచాయతీ సర్పంచ్ పోతుల నాగమహేశ్వరి మాట్లాడారు. అచ్చంపేట అభివృద్ధిలో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు మంచి పాత్ర పోషించారని, ప్రస్తుత ప్రత్యేక శిబిరం ద్వారా మరింత అభివృద్ధి జరగాలని చెప్పారు. ఉప సర్పంచ్ పబ్బినీడి ఈశ్వరరావు మాట్లాడుతూ అచ్చంపేటలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆదిత్య ఎన్ఎస్ఎస్ విద్యార్థుల పాత్ర ఉందన్నారు. పంచాయితీ వనరుల కేంద్రం లింక్ ఆఫీసర్ జె.రాంబాబు మాట్లాడుతూ చెత్త నుండి సంపద అనే అంశంపై సర్వే, అవగాహన ర్యాలీ లను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు అచ్చంపేట, బ్రహ్మానందపురం, కొప్పవరం గ్రామాల్లో నిర్వహించనున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ బృందాన్ని నన్నయ విశ్వవిద్యాలయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.కిరణ్‌చంద్ర, జిల్లా అధికారి డాక్టర్ పి.వి.కృష్ణారావు, ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందించారు. హెచ్ఎం ఎన్.ఎ.రామచంద్రమూర్తి, ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, ఎల్.దివాకరరావు, పోతల రాంబాబు, నక్కా ఏసు బాబు పాల్గొన్నారు.

మత్స్యకారులకు సిఎం క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి- కాకినాడ రూరల్


సమావేశంలో మాట్లాడుతున్న నేత

మత్స్యకారుల మనో భావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జగన్నాధపురం సత్యదేవి నగర్, 25వ డివిజన్‌లో ఏర్పాటు చైసిన విలేకర్ల సమావేశంలో మచ్చా గంగాధరరావు, కర్రి నారాయణరావు, మల్లాడి రాజు, బడే గోవిందు మాట్లాడారు. మత్స్యకారులను ఎస్‌టిల జాబితాలో చేర్చాలని వైజాగ్‌లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మత్స్యకార సంఘ నాయకుల వినతిపత్రంతో కలవడానికి వెళితే వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడారని తెలిపారు. దేశంలో 13 రాష్ట్రాల్లో మత్స్యకారులు ఎస్‌టిలుగా గుర్తింపు పొందారన్నారు. ఈ నెల11న శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని, అదే రోజు కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతున్నామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లి ప్రాణాలతో తిరిగి వస్తామని గ్యారంటీ లేని పోరాటం తమదని ఆవేదన వ్యక్తం చేశారు.

మినీ స్టేడియం నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి-పిఠాపురం

రూ.2 కోట్ల నిధులతో త్వరలో పిఠాపురంలో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంఎల్ఎ వర్మ అన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్లో శనివారం వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంతసేపు క్రీడాకారులతో కబడ్డీ పోటీలు ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్ ఛైర్మన్ పిల్లి చిన్న, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ దేవరపల్లి రామారావు పాల్గొన్నారు.


కబడ్డీ ఆడుతున్న ఎంఎల్ఎ వర్మ

సమస్యల పరిష్కారానికి జన్మభూమితో కృషి

ప్రజాశక్తి - కాకినాడ

సమస్యల పరిష్కారానికి జన్మభూమి ద్వారా కృషి చేస్తున్నామని కాకినాడ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. శనివారం నగరంలో పలుడివిజన్లలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఆర్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుంకర పావని, కమీషనర్ కె.శివపార్వతి, కార్పొరేటర్లు జహేరా ఖాతూన్, బలువూరి రామకృష్ణ, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, లంకే హేమలతా గోపి, మాకినీడి శేషుకుమారి, మల్లిపూడి దీప్తి, అజ్జు, ఐసిడిఎస్ అధికారి పంతం సావిత్రి, అర్బన్ తహశీల్దారు జి.బాలసుబ్రహ్మణ్యం, టిపిఆర్ఒ భాస్కరరావు పాల్గొన్నారు.

సామర్లకోట : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమానికే పలు పథకాలు అమలు చేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ మన్యం పద్మావతి చెప్పారు. శనివారం స్థానిక మున్సిపల్ యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పద్మావతి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం ప్రతిపక్ష వార్డు కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పట్టణం, వార్డుల్లో సమస్యలు పరిష్కారానికి మంచి వేదిక జన్మభూమి అని చెప్పారు. తమకు సమాచారం ముందస్తుగా తెలియజేయలేదని ప్రతిపక్ష కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, కాళ్ల లక్ష్మీనారాయణ అధికారపక్ష నేతలు మధ్య వాగ్వివాదం రేగింది. అనంతరం ఈ సమావేశంలో హెల్త్ సిబ్బంది వార్డు ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ, వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు, యార్లగడ్డ అక్కిరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి పాల్గొన్నారు.


సామర్లకోటలో..

కాకినాడ రూరల్ : జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తొలగించే చర్యలు ప్రభుత్వం చేపడుతున్నట్లు ఎంపిడిఒ కె.విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం కాకినాడ రూరల్ మండలం రేపూరు, పెనుమర్తి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్‌లు తలాటం వెంకటేశ్వరరావు (శ్రీను), కాకరపల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు గోవిందరాజులు, బీబీలు, పెండెం కృష్ణ పాల్గొన్నారు.

పెదపూడి : గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పెదపూడి ఎంపిపి జుత్తుక సూర్యకుమారి అన్నారు. శనివారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమ కుమారప్రియం గ్రామంలో సర్పంచ్ సిద్ధాంతుల సూరిబాబు అధ్యక్షతన కైకవోలు గ్రామంలో ఎంపిపి జుత్తుక సూర్యకుమారి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల పిహెచ్‌సిల్లో 20 రకాలు, జిజిహెచ్‌లో 63 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కైకవోలు సర్పంచ్ మట్టపర్తి అలివేలు మంగాదేవి, నూని రామచంద్రరావు, నూని దొరబాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సిద్ధాంతుల కొండబాబు, ఎంపిడిఒ పి.చక్రధరరావు, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


కాకినాడలో..

నేడు మహిళా వైద్యులకు ముగ్గుల పోటీ

ప్రజాశక్తి - కాకినాడ

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దంత వైద్యులకు ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కాకినాడ శాఖ అధ్యక్షులు డాక్టర్ రఘురామ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గైగోలుపాడులోని చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కొత్త పెన్షన్ విధానం రద్దుకు పోరాటం

ప్రజాశక్తి-కాకినాడ

నూతన పెన్షన్ విధానం రద్దుకోసం పోరాడతామని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.మోహన్‌రావు, సిహెచ్.సత్యనారాయణరాజు తెలిపారు. ఈ నెల 9న నిర్వహించే ఆందోళనకు తమ సంఘ సభ్యులంతా హాజరవుతామని చెప్పారు. పెన్షన్ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తొందన్నారు. దీనిలో భాగంగా సిపిఎస్ నిబంధనను పొందుపరిచిందని చెప్పారు. 2004కు ముందు ఉద్యోగంలోకి వచ్చిన వారికే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని భ్రమలు కల్పిస్తున్నారని చెప్పారు.


హెచ్ఎంతో విద్యార్థిని షెర్లిన్

ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాల విద్యార్థిని షెర్లిన్ సువర్ణ సహాయం జాతీయ స్థాయి అండర్ 14 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సిస్టర్ లిజియాన్ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులను అభినందించారు. గత నవంబరు 6న కర్నూలు మీట్‌లో ఆమె జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థిని నేతుల సెబాస్టియన్ దేవసహాయం, మేరి ఇందిర, పిఇటిలు శిరిష, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నేడు జన్మభూమి 5కె రన్

ప్రజాశక్తి-సామర్లకోట

5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఛైర్మన్ మన్యం పద్మావతి ఆధ్వర్యంలో నేడు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రవేశపెట్టిన జన్మభూమిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొనాలని కమిషనర్ కోరారు.

298 మందికి ఉపకార వేతనాలు

ప్రజాశక్తి-సామర్లకోట

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 298 మంది విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే ఉపకారవేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కళాశాల ప్రిన్సిపల్ ఐ.శారద చెప్పారు. అంతేకాక దాతలు, సంస్థలతో కూడా విద్యార్థులకు నగదు బహుమతులు అందించేటట్లు కృషి చేసి ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. జనరల్ కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు, వాటి ఉపయోగాల గురించి వివరించారు.

రాధాకృష్ణకు పిహెచ్‌డి

ప్రజాశక్తి- కాకినాడ

పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.రాధాకృష్ణ సిద్ధాంత వ్యాసం 'మల్టీ పెర్‌స్పెక్టివ్ అనాలిసిస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్' జెఎన్‌టియుకె అధికారుల ఆమోదం పొందిందని జెఎన్‌టియుకె పిఆర్ఒ సాయిబాబా తెలిపారు. ఆయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించిందని తెలిపారు.

పారిశ్రామికీకరణతో అభివృద్ధి : మంత్రి లోకేష్

ప్రజాశక్తి - పెద్దాపురం

పారిశ్రామికీకరణ ద్వారానే రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పెద్దాపురం ఎడిబి రోడ్డులో ఏర్పాటు చేసిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్, విటిరో సిరమిక్ టైల్స్ పరిశ్రమను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నాటికి రాష్ట్రంలో ఐటి సెక్టార్ ద్వారా లక్ష మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ వస్తువుల తయారీ యూనిట్ల ద్వారా మరో రెండు లక్షల మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం పరిశ్రమల ఏర్పాట్లలో భాగంగా రాష్ట్రంలో సెల్‌ఫోన్ల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాట్లు అవుతున్నాయని చెప్పారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అపర్ణ టైల్స్ ప్లాంట్ విస్తీర్ణానికి అవసరమైన భూమి ఇస్తామన్నారు. అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ ఎస్.రెడ్డి మాట్లాడుతూ పెద్దాపురంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ల ద్వారా ఏడాదికి 50 లక్షల చదరపు మీటర్ల టైల్స్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. రూ.500 కోట్లతో ప్రారంభించిన ఈ యూనిట్ మొదటిదశలో రూ.250 కోట్లు అవుతుందన్నారు. దీనిద్వారా 750 మందికి ఉపాధి ఉంటుందని చెప్పారు. రెండో యూనిట్ పూర్తయితే మరో 1000 మందికి ఉపాధి కల్పిస్తామని తెలిపారు.

ఎన్‌టిఆర్ గృహసముదాయం పరిశీలన

అనంతరం స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలో 1724 మందికి నిర్మిస్తున్న అపార్టమెంట్ల సముదాయాన్ని మంత్రి నారా లోకేష్, నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఈ నిర్మాణాలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జెడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎన్.వీరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆర్‌డిఒ వి.విశ్వేశ్వరరావు, వైస్ చైర్మన్ కొరిపూరి రాజు, టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, ఎఎంసి చైర్మన్ ముత్యాల రాజుబ్బాయి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు కొత్తెం శ్రీనివాసరావు(కోటి), తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మంత్రి లోకేష్

7న ఎన్ఎజె నేత నవీన్‌కు సన్మానం

ప్రజాశక్తి-పెద్దాపురం

ఎన్ఎజె జాతీయ కార్యదర్శి నవీన్‌కు ఈ నెల 7న ఎపిడబ్ల్యుజెఎఫ్ పెద్దాపురం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయనున్నట్లు రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్‌కె.మున్నీ తెలిపారు. స్థానిక కొత్తసంత మార్కెట్ వద్ద జరిగే ఈ సన్మానసభకు డివిజన్ సెక్రటరీ పలివెల రాజీవ్ అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎండి అధికారి, బంగార్రాజు, ఏలియా, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.

నేడు జన్మభూమి 5కె రన్

ప్రజాశక్తి-పెద్దాపురం

జన్మభూమి - మాఊరు 5వ విడత కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న ఉదయం 5కె రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నుంచి ఈ 5కె రన్ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, తదితరులు పాల్గొంటారని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి-కోటనందూరు

ప్రజల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వీటిని, సద్వినియోగపరచుకోవాలని తుని మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ అన్నారు. తుని పట్టణంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద, బలహీన వర్గాల ప్రజలకు, పట్టణ పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా పట్టణ పేదలందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

7న విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-పెద్దాపురం

వివేకానందుని జయంతి సందర్భంగా పెద్దాపురం మండలం జి.రాగంపేటలోని పరిపూర్ణ స్వచ్ఛంద సేవాసంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు సూరెడ్డి ఏసుబాబు, సెక్రటరీ బి.ఫణిబాబు, ఉపాధ్యక్షులు ఆర్.మంగరాజు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ నెల 7న ఉదయం 9 గంటలకు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఈ పోటీలు ప్రారంభం అవుతాయన్నారు.

సిపిఎస్ రద్దుకు 9న ధర్నా

ప్రజాశక్తి-జగ్గంపేట

సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న తాలుకా స్థాయిలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. స్థానిక యుటిఎఫ్ హోంలో పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.సీతారామరాజు, సెక్రటరీ వివి కృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి.సాయిరామ్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పివివి సత్యనారాయణ, బివి.సింగ్రావు, సతీష్‌బాబు, గోపాల్, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు నాగు

ప్రజాశక్తి-పెదపూడి

30 సార్లు రక్తదానం చేసిన రావాడ నాగు అందరికీ ఆదర్శప్రాయుడు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వైడి రామారావు అన్నారు. స్వామి వివేకానంద యువ మహోత్సవం సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్రాజ్ స్థానిక ఐడియల్ కాలేజీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గొల్లల మామిడాడకు చెందిన నాగు 30సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడమే కాక గ్రామాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకుగాను ఆయన సేవలను గుర్తించి స్వామి వివేకానంద యూత్ అవార్డు బహూకరించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, బాదం బాలకృష్ణ, డాక్టర్ కోనాల తమ్మిరెడ్డి, జిల్లా జనసేన సభ్యుడు జి.మామిడాడ లయన్స్ క్లబ్ శ్రీసూర్య సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత ద్వారా మహిళాభ్యుదయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళా సాధికారత ద్వారానే మహిళాభ్యుదయం సాధ్యమవుతుందని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మహాత్మగాంధీ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సావిత్రీబాయ్ పూలే జయంతిసభలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించినంత మాత్రాన మహిళా సాధికారిత సాధించినట్టు కాదని, మహిళా సాధికారిత అంటే అన్ని రంగాల్లో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, నిరంతరం చైతన్యం ద్వారా మహిళలకు వివిధ సాధ్యం అవుతుందని చెప్పారు. సావిత్రీ బాయ్ పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మహిళా ఉపాధ్యాయులు సమాజంలోని మహిళల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఎంఇఒ జివిఆర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ప్రముఖమైందని, ప్రముఖ పాత్ర వహించే మహిళలు ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ప్రముఖ పాత్ర వహిస్తేనే మహిళా అభ్యుదయం జరుగుతుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరవర్మ మాట్లాడుతూ స్త్రీ సాధికారిత సాధించాలంటే ప్రతి మహిళా విద్యాభివృద్ధి సాధించాలన్నారు. తొలుత సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిరియాల జయశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కెవిఎన్ఎల్ తులసి, ఎమ్‌జెసి మాత, అపర్ణ, లలిత, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కె.సూరిబాబు, యు.సూర్యనారాయణ, పి.అనంతరావు, నూకరాజు, సీతారామారావు, సీతారామకుమార్, శివనారాయణ, ప్రకాశరావు, వేణుగోపాల్, యాళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు వెంకట్‌కు పురస్కారం

ప్రజాశక్తి - అన్నవరం


వెంకట్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

అన్నవరం సత్యదేవ జూనియర్ కళాశాలలో అధ్యాప కునిగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న గంట సాల వెంకట్‌కు యువజన సేవా పురస్కారం లభించింది. జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్రాజ్ యువజన మహోత్సవం 2018కి గాను వివిధ రంగాల్లో సేవ చేస్తున్న ఆయన కృషిని గుర్తించి ఈ పురస్కారం వెంకట్‌కు లభించింది. నన్నయ యూనివర్సిటీ విసి ముత్యాల నాయుడు వెంకట్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరును ప్రతిపాదించారు. ఈ మేరకు కాకినాడ ఐడియల్ కళాశాలలో సెట్‌రాజ్ ఎడి పివి.రావు పురస్కారాన్ని వెంకట్‌కు అందించి సత్కరించారు. వెంకట్‌ను కళాశాల ప్రిన్సిపల్ దొంకాడ గిరి, అధ్యాపకులు అభినందించారు.

మత్స్యకారులపై చిన్నచూపు తగదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మత్స్యకారులపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిన్నచూపు తగదని కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసింహరాజు అన్నారు. తాళ్లరేవులో మత్స్యకార నాయకులు విలేకర్లతో మాట్లాడారు. మత్స్యకార్లను ఎస్‌టిల్లో చేర్చాలని 13 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యమకారులు విశాఖ దక్షిణ ఎంఎల్ఎ వాసిపల్లి గణేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్ళగా మత్స్యకారులను ఉద్దేశించి తాట తీస్తామని చంద్రబాబు అనడం సిఎం స్థాయికి తగదన్నారు. మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికలకు ముందు మత్స్యకారులను ఎస్‌టిల్లో చేరుస్తామని, మేనిఫెస్టోలో పేర్కొన్న చంద్రబాబుకు కుప్పం నియోజకవర్గంలో 60 శాతం ఉన్న మత్స్యకారులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లాడి భైరవమూర్తి, వైసిపి మండల కార్యదర్శి రాయుడు గంగాధరావు, మత్స్యకార నాయకులు సంగాని దాసు, కంబాళ్ళ కృష్ణ, అత్తిలి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో రుణమాఫీపై నిలదీత

ప్రజాశక్తి-తాళ్లరేవు

జన్మభూమి మా ఊరుకు ప్రత్యేక పరిశీలనాధికారిగా వచ్చిన పి.ప్రభాకరరావును జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు వల్లు రాజబాబు నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోలో రైతాంగానికి పూర్తి రుణమాఫీ చేస్తానని ప్రకటించి రైతులకు అన్యాయం చేశారన్నారు. పోలేకుర్రులో సర్పంచ్ మోండి హరిచిన్నారావు అధ్యక్షతన శనివారం జరిగిన జన్మభూమి సభలో రాజబాబు కౌలు రైతుల సమస్యలపైన అధికారులను నిలదీశారు. రెండు విడతలుగా చేసిన రుణమాఫీ కొంతమేరకు ఇచ్చినా సొంతభూమి ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని కౌలు రైతులకు ఒరిగిందేమిలేదని చెప్పారు. ఆయన వెంట సంఘం అధ్యక్షులు పలివెల శేషారావు, పలువురు కౌలు రైతులు ఉన్నారు. దీనిపై ప్రభాకరావు మాట్లాడుతూ రుణమాఫీ అంశాన్ని కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. సభలో వైసిపి నాయకులు దడాల బుజ్జిబాబు, బాలసుబ్రహ్మణ్యం ప్రజల సమస్యలపై ప్రశ్నించారు. సర్పంచ్ మోండి హరిచిన్నారావు పలు ప్రజాసమస్యలను అధికారులకు తెలియజేశారు. అంతకుముందు పి. మల్లవరంలో జరిగిన జన్మభూమి సభలో సర్పంచ్ కొడిపూడి శివన్నారాయణ పలు ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పనితీరుపై ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుమూరి అనంతలక్ష్మి, లక్ష్మన్‌రావు, జెడ్‌పిటిసి వండమండ రామలక్ష్మి, బాబి, ఉంగరాల వెంకటేశ్వరావు, దున్న సత్యనారాయణ, ఎంపిడిఒ సిహెచ్ చిన్నబాబు, తహశీల్దార్ ఎల్. జోషఫ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చినరాజప్పకు రోటరీ పురస్కారం

ప్రజాశక్తి-పెద్దాపురం

ఈ నెల 7న సాయంత్రం 5 గంటలకు స్థానిక లెక్చరర్స్ కాలనీలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పకు వృత్తి మానోత్సవ విశిష్ట పురస్కారం అందించనున్నట్లు రోటరీ అధ్యక్ష కార్యదర్శులు జివివి శేషకుమార్, ఆర్‌విఎస్ ప్రకాష్ తెలిపారు. ఈసందర్భంగా గ్రంధి శ్రీరామమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు గ్రంధి సూర్య వెంకటేశ్వరావులు బహుకరించిన రోటరీ కైలాసరథంను రోటరీకు అందజేస్తారన్నారు.

టిడిపి కార్యకర్తల సస్పెన్షన్‌కు సిఫార్సు

ప్రజాశక్తి-పిఠాపురం

ఇటీవల దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకున్న శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం విషయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరించిన నేపథ్యంలో ముగ్గురు కార్యకర్తలను సస్పెండ్ చేయాలని టిడిపి అధిష్టానానికి సిఫార్సు చేసినట్లు పార్టీ నేతలు తెలిపారు. శనివారం స్థానిక ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, పిల్లి చిన్నపిల్లి రవి, దేవరపల్లి రామారావు, రెడ్డెం భాస్కరరావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి

ప్రజాశక్తి-జగ్గంపేట

గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి కుమార్ అన్నారు. మండలంలోని కాండ్రేగుల, మర్రిపాక గ్రామాల్లో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాండ్రేగుల గ్రామంలో ప్రజలు భావరం నుంచి సరఫరా చేస్తున్న ఫిల్టర్ వాటర్‌ను గ్రామానికి అందించాలని కోరారు. నాటుసారా అరికట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడులో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌కు డిసిబి చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు గొంతిన సురేష్ స్వాగతం పలికారు. ముందుగా టిడిపి మండల అధ్యక్షులు గొంతిన సురేష్ లోకేష్‌కు మండలంలో అభివృద్ధి జరగాల్సిన పనులను లోకేష్‌కు విన్నవించారు. లోకేష్ మాట్లాడుతూ మండలంలో టిడిపిని ముందుకు తీసుకెళ్లాలని గొంతిన సురేష్‌కు సూచించారు. ఎఎంసి చైర్మన్ కొమ్ముల కన్నబాబు లోకేష్‌కు స్వాగతం పలికినవారిలో ఉన్నారు.

అన్ని రంగాల్లోనూ మహిళల రాణింపు

ప్రజాశక్తి-పెదపూడి

మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని పెదపూడి ఎంపిపి జుత్తుక సూర్యకుమారి అన్నారు. శనివారం మండల మానవ వనరుల కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంటింటికే పరిమితమైన ఆ రోజుల్లో సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహాయ సహకారాలతో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారని, యావత్ భారత జాతికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో కూడా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వి.సత్యనారాయణ, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సమ్మంగి శ్రీరాములు, కార్యదర్శి పంపన సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విలీన మండలాల్లో అభివృద్ధిని అడ్డుకుంటే సహించం



రేషన్ కార్డులు అందిస్తున్న ఎంఎల్ఎ, ఎంపిపి



జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపిపి చిచ్చడిమురళి

- ఎంపిపిలు కారం శిరమయ్య, చిచ్చడి మురళి

- ఎటపాక సభలో గందరగోళం

ప్రజాశక్తి - విఆర్‌పురం

విలీన మండలాల్లో పోలవరం బూచిని అడ్డుపెట్టుకుని అభివృద్ధి కుంటపరిస్తే సహించబోమని విఆర్‌పురం ఎంపిపి కారం శిరమయ్య తెలిపారు. మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్ సోంది రత్నకుమారి అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు గ్రామసభ శనివారం నిర్వహించారు. గ్రామసభలో విఆర్‌పురం బిసి కాలనీలో కొంత కాలంగా నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులను నిలదీశారు. నీటి సమస్యను పరిష్కరించకుం టే మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దీంతో ఎఇ శ్యాంసుందర్ వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ వంతల రాజేశ్వరి మాట్లాడుతూ విలీన మండలాల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని, అభివృద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ముత్యాల కుసుమాంభ, ఎంపిటిసి సభ్యులు సోడి మహాలక్ష్మి, కో.ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్‌రావు, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు ముత్యాల రామారావు, ఎంపిడిఒ కె.రామలింగేశ్వరావు, ఎంఆర్ఒ జివివికె.ప్రసాద్, ఎంఇఒ వివి.లక్ష్మీనారాయణ, సిడిపిఒ శంషాద్‌బేగం, పిఆర్ఎఇ చదల రామకృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ ఎఇ త్రిమూర్తులు, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్‌రావు, ఐకెపి ఎపిఎం జి.కిషోర్‌బాబు, సిపిఎం నాయకులు బొప్పిన కిరణ్, పూనెం సత్యనారాయణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమి పేరుతో ప్రజలను మభ్య పెడుతున్న ప్రభుత్వం

చింతూరు : జన్మభూమి పేరుతో ప్రజలను మభ్య పెడుతూ ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నారని సిపిఎం చింతూరు కార్యదర్శి ఎంపిపి చిచ్చడి మురళి ఆరోపించారు. శనివారం పెద్దశీతనపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన మూడో విడత, నాల్గోవ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారని, వాటిలో 30 శాతం మాత్రమే పరిష్కారం చేసి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. అనేక గ్రామాల్లో గిరిజనులు సాగుచేసుకుంటున్న 2ఎ భూములకు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట బోర్లు మంజూరు చేయాలని పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పల్లపు వెంకట్, మడకం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గొర్రె అప్పారావు, సుబ్బారావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చట్టి గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో చింతూరు ఐటిడిఎ పిఒ అభిషిక్త్ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో షోలార్ ప్యానల్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, జన్మభూమి నోడల్ అధికారి వెంకటరత్నం పాల్గొన్నారు.

రసాబాసగా సభ

ఎటపాక : మండలంలోని నందిగామ పంచాయాతీలో శనివారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం రసాభాసగా మారింది. గతంలో అధికారులుకు విన్నవించుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని ప్రజలు నిలదీశారు. ఒడిఎఫ్ వ్యక్తిగత మరుగుదొడ్లను నాసిరకం ఇటుకలతో నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీలో ఉన్నవారికి మాత్రమే రేషన్‌కార్డులు, సంక్షేమ పథకాలు అధికారులు మంజూరు చేస్తున్నారని సిపిఎం నాయకులు కందుల శ్రీనివాస్ అన్నారు. వైసిపి నాయకులు దొంతు మంగేశ్వరరావు రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య పింఛన్ల గురించి ఎంఎల్ఎ రాజేశ్వరిని నిలదీశారు. టిడిపి శ్రేణుల, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకోవడంతో గొడవ సర్దుమనిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చిన్నారావు, డీటీ జానకిరామయ్య, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రాజు, వెలుగు ఎపిఎం సుధాకర్ పాల్గొన్నారు.

వ్యవసాయాధికారి వైఖరికి నిరసన

ప్రజాశక్తి - కోరుకొండ

మండల వ్యవసాయ శాఖాధికారి కరుణాకరరాజు వ్యవహారశైలి సక్రమంగా లేదని మండల విత్తనాల, పురుగుమందుల షాపుల యాజమాన్యం మూడు రోజుల నుంచి దుకాణాలను బంద్ చేశారు. ఎఒ వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. శ్రీరంగపట్నం సొసైటీలో శనివారం మధ్యాహ్నం ఎరువులు ఇస్తామని ఎఒ చెప్పగా, కొంత మంది రైతులు సొసైటీ వద్దకు వచ్చారు. ఎఒ ఆ సమయంలో హాజరు కాకపోవడంతో ఆగ్రహించిన రైతులు సొసైటీ ఆవరణలో నిరసన, ధర్నా చేపట్టారు. ఎఒ వైఖరి సక్రమంగా లేదని రైతులు అత్తిలి సూరిబాబు, అంజూరి భద్రం తెలిపారు.

న్యాయసేవలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రంపచోడవరం రూరల్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రంపచోడవరం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినట్లు సంస్థ కో-ఆర్డినేటర్ కొమ్మన కమలరత్నం తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ కెవిఎస్. సాయిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల న్యాయ సేవ అధికారి సంస్థ ఛైర్మన్ జి.బాబునాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణలో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కుల భాగం-3 ప్రకారం ప్రతి పౌరుడికి జీవించే హక్కు, స్వేచ్ఛ సమానత్వం, గౌరవం అందరికి సమాన అధికారాలు, మాట్లాడే హక్కు, ఉద్యోగం, ఉపాధి తదితర హక్కులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ అధికారి చుక్క సంతోష్‌కుమార్, శ్రీనివాస్, నవీన్‌కుమార్, చిన్నారెడ్డి, డివిఎస్.ప్రకాష్, కారం శేషయమ్మ, కారుకోడి పూజ, సోమరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటం

ప్రజాశక్తి - చింతూరు

ఈ నెల 4, 5 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగిన సిపిఎం జిల్లా మహాసభల్లో చింతూరు మండలం నుంచి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా కుంజా సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులుగా చిచ్చడి మురళి, పల్లపు వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మూడేళ్ల కాలంలో మండలంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిసా _మన్నారు. ప్రభుత్వం పోలవరం పేరుతో గిరిజన గ్రామాలను నీట ముంచి వారిని రోడ్డున పడవేసే విదంగా విధానాలు తీసుకు వస్తుందన్నారు. అనేక ఏళ్ల నుంచి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను ఒక పక్క ఫారెస్ట్‌వారు, మరోపక్క రెవెన్యూ వారు బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. 2012 నుంచి గిరిజనులకు రావాల్సిన తునికాకు బోనస్ చెల్లించకుండా వారి కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందని విమర్శించారు. ఈ సమస్యల పై ప్రజలను ఐక్యం చేసి ప్రభుత్వంపై పోరుకు సిద్దం చేస్తామని తెలిపారు.

రెండు నెలలుగా అందని వేతనాలు

ప్రజాశక్తి - మారేడుమిల్లి

గిరిజనుల తాగునీటి కష్టాలు తీర్చే తమకు జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కుట్రవాడ, పురోషోత్తమపట్నం, సత్యసాయి తాగునీటి సరఫరా ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి నెల వేతనాల అమలు చేయకపోగా ఎల్అండ్‌టి కాంట్రాక్టులు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని చేసే ఉద్యోగుల్లో అన్ని మతాల వారు ఉన్నారని, కనీసం క్రిస్మస్ పండుగకు కూడా రెండు నెలల జీతాలు మంజూరు చేయలేదని చెప్పారు. ఎల్అండ్‌టి అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వం ఇచ్చినా ఇవ్వక పోయినా ప్రతి నెల వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ అగ్రిమెంట్‌ను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చినప్పుడే వేతనాలు అందిస్తామని చెబుతున్నారన్నారు. సంబంధిత అధికారులు ఎల్అండ్‌టిపై చర్యలు తీసుకుని సంక్రాంతి పండుగకు ముందే పదో తేదీలోపు రెండు నెలల జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పండుగ మూడు రోజులు విధులకు హాజరు కాకుండా ఇంటి వద్దే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి తాగునీటి సరఫరా సిబ్బంది సంఘం అధ్యక్షులు పోలాడి శ్రీను, కోటేశ్వరరావు, సెక్రటరీలు, స్వామిదొర, కట్టామూరి వీరబాబు పాల్గొన్నారు.

జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన హైడల్ డైరెక్టర్

ప్రజాశక్తి - మోతుగూడెం

ఎపి జెన్‌కో హైడిన్ డైరెక్టర్ సిహెచ్.నాగేశ్వరరావు, జెన్‌కో అడ్వైజర్ జి.ఆదిశేషు, సివిల్ సిఇ రత్నబాబు, సీలేరు కాంప్లెక్స్‌లోని సీలేరు, డొంకరాయి, మోతుగూడెం ప్రాంతాల్లో ఉన్న జలవిద్యుత్‌కేంద్రాలను శనివారం సందర్శించారు. అనంతరం మోతుగూడెంలోని జెన్‌కో అతిథి గృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం మోతుగూడెంలో ఉన్న జెన్‌కో గుత్తేదారులు ఐడిల్ డైరెక్టర్‌ను గుత్తేదారున్ని సన్మానించారు. రెండేళ్ల నుంచి మోతుగూడెం ప్రాంతంలో పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమను నమ్ముకున్న కార్మికులు తమ వద్ద పనులు లేకపోవడంతో వివిధ రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. ఈ ప్రాంతంలో తమకు కార్మికులకు పనులు సమకూర్చాలని అధికారులు డైరెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ ఎల్.మోహనరావు, ఎస్ఇ గోపాలకృష్ణ, సివిల్ ఎస్ఇ, మురళి మోహన్, ఇఇలు రమేష్, సత్యనారాయణ, ఎడిలు, ఎఇలు పాల్గొన్నారు.



అతిథి గృహంలో మాట్లాడుతున్న హైడల్ డైరెక్టర్ నాగేశ్వరరావు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా బొప్పిన కిరణ్, పూనెం సత్యనారాయణ

ప్రజాశక్తి - విఆర్ పురం



కిరణ్



సత్యనారాయణ

సిపిఎం జిల్లా కమిటి సభ్యులుగా మండలానికి చెందిన బొప్పిన కిరణ్, పూనెం సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ నెల 4, 5వ తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగిన సిపిఎం 22వ జిల్లా మహాసభల్లో పార్టీ నూతన కమిటీని ఎన్నుకుంది. మహాసభల అనంతరం పార్టీ ఎన్నుకున్న 23మంది జిల్లా కమిటీ సభ్యుల్లో మండలానికి చెందిన కిరణ్‌ను, సత్యనారాయణను ఎన్నుకున్నారు. బొప్పిన కిరణ్ ప్రస్తుతం విఆర్‌పురం సిపిఎం మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కిరణ్ సిపిఎం వ్యవస్థాపక తొలితరం నాయకుల్లో ఒకరైన బొప్పిన భీమయ్య మనవడు. విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐలో చురుకైన కార్యకర్తగా పనిచేసి, ఎస్ఎఫ్ఐలో డివిజన్ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా వివిధ పదవులను చేపట్టారు. ఆ తరువాత సిపిఎంలోకి ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి ఇటీవల జరిగిన సిపిఎం 7వ మండల మహాసభలో సిపిఎం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పూనెం సత్యనారాయణ 1985 ముందు సిపిఎం పోరాటాలకు ఆకర్షితులై పార్టీ ప్రజాసంఘాల్లో చేరారు. 1985లో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. 2001 నుంచి 2005 వరకు సర్పంచ్‌గా పనిచేశారు. 2008 నుంచి 2017 వరకు సిపిఎం మండల కార్యదర్శిగా మూడు సార్లు పనిచేశారు. కిరణ్, సత్యనారాయణ గిరిజన, గిరిజనేతర పేద ప్రజల సమస్యల పట్ల పార్టీ ఇచ్చిన పిలుపునకు అనేక పోరాటాల్లో పాల్గొని నేడు జిల్లా కమిటీలో సభ్యులుగా స్థానం పొందారు.

మూతబడిన పాఠశాలను పున:ప్రారంభించాలి

ప్రజాశక్తి - ఎటపాక

మండల పరిధిలోని కావవరం కాలనీలో మూతపడిన పాఠశాలను తిరిగి పున:ప్రారంభించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శనివారం ప్రధాన రహదారిపై భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రేషనలైజేషన్‌లో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల నిష్పత్తి తక్కువగా ఉన్న పాఠశాలను ఎత్తివేశారని చెప్పారు. గతంలో కావవరం ఎంపిపిఎస్ ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తి తక్కువగా ఉందని తప్పుడు నివేదక ఇవ్వడంతో పాఠశాలను మూసివేశారన్నారు. కాని ఈ పాఠశాలలో 30 మంది విద్యార్థులు ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పారు. విషయం తెలుసుకన్న మండల విద్యాశాఖ అధికారి సంఘటనా స్థలానికి చేరుకుని ఈ సమస్యలను ఉన్నతదికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాల పున:ప్రారంభం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆక్రమణలను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో కొన్ని వ్యాపార సంస్థలు పార్కింగ్ సదుపాయం కల్పించకుండా రోడ్డులను కబ్జాచేసి పార్కింగ్‌లుగా వినియోగిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా బిసి యువజ సంఘం అధ్యక్షులు దాస్యం ప్రసాద్ కోరారు. ఈ మేరకు బిసి యువజన సంఘం నగర నాయకులు ఉల్లూరి రాజు, రూరల్ ప్రధాన కార్యదర్శి మైసర్ల సంతోష్, యువనాయకులు కె.సాయిరామ్‌సింగ్, శ్యామ్, సతీష్, కూర్మారావు, ప్రవీణ్, టి.సాయి శనివారం కమిషనర్‌ను కలుసుకుని వినతిపత్రం అందించారు. వాహనాలు పెరగడంతో ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సెల్లార్‌లను తొలగించి, వాటిని పార్కింగ్‌లకు ఉపయోగించేలా గతంలో చర్యలు చేపట్టడాన్ని అభినందిస్తున్నామన్నారు. మార్కెట్‌లో అనేక షోరూమ్‌లు ఎటువంటి పార్కింగ్ సదుపాయాలు కల్పించకుండా యథేచ్ఛగా తమ షాపుల ఎదుట రోడ్డును కబ్జాచేసి పార్కింగ్‌కు ఉపయోగించుకుంటున్నాయన్నారు. అటువంటి వ్యాపారా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.

దళితులపై దాడులకు వ్యతిరేకంగా 11న సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

మతోన్మాదులు దళితులపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 11న దళితులు, మైనార్టీలపై మనువాదుల దాడులు-అంబేద్కరిస్టుల తక్షణ కర్తవ్యం పేరుతో సదస్సు నిర్వహించాలని దళిత సంఘాలు నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం స్థానిక కచేరీపేటలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో దళిత సంఘాల నాయకులు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎస్‌సి ఎస్‌టి ఫోరం అధ్యక్షులు గుడాల కృష్ణ మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కులదురహంకారం పెరిగిపోయిందన్నారు. ఈ కారణంతోనే దళితులు, మైనార్టీలపై దాడులు పెచ్చుమీరు తున్నాయన్నారు. 200 ఏళ్ల నుంచి నిర్వహిస్తున్న భీమ్ కోరేగావ్ స్మృతి సందర్భలకులపై మతోన్మాదులు దాడి చేశారన్నారు. ఇలాంటి దాడులను అంబేద్కరిస్టులు, లౌకిక శక్తులు, మేధావులు ఖండించాలన్నారు. ఈ నేపధ్యంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 11న సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ భవన్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే ఈ సదస్సులో ముఖ్య అతిథిగా దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ కన్వీనర్ వి.శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎస్‌సి ఎస్‌టి ఫోరం గౌరవాధ్యక్షులు ఎ.రామేశ్వరరావు, కార్యదర్శి నూకరాజు, నాయకులు బయ్యా రాజేంద్రకుమార్, కెవిపిఎస్ నాయకులు కెఎస్.శ్రీనివాస్, ఐఎన్‌టియుసి నాయకులు సబ్బతి ఫణీశ్వరరావు, ఆర్‌పిఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయినాపురపు సూర్యనారాయణ, అడ్వకేట్ పృథ్వీరాజ్, బిఎస్‌పి నాయకులు కృష్ణఫర్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజా, కెవిపిఎస్ నాయకులు డేవిడ్ పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-పెద్దాపురం

జన్మభూమి సభలో వృద్ధుడు అకస్మాత్తుగా కుప్పకూలిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. పెద్దాపురం పట్టణంలో శనివారం 23, 24 వార్డులకు సంబంధించి స్థానిక వీర్రాజుపేటలో గ్రామసభ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు ప్రసంగిస్తుండగా ఎదురుగా కుర్చీలో కూర్చున్న వృద్ధుడు నాశిక వీరభద్రరావు (70) ఆకస్మికంగా కుర్చీలో నుంచి కిందకి పడిపోయి అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. ఈ సంఘటన చూసిన వెంటనే చైర్మన్ సూరిబాబురాజు వెంటనే స్పందిస్తూ మైకులో ఈ గ్రామసభకు హాజరైన వారిలో వైద్యసిబ్బంది ఉంటే ఈ వృద్ధునికి వెంటనే తక్షణ వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభలకు వైద్య సిబ్బంది ఎవరూ హాజరుకాలేదు. దీంతో చైర్మన్, మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకుని ఆ వృద్ధుడిని కమిషనర్ కారులో పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి చూసి వెంటనే అతన్ని కాకినాడకు తరలిస్తుండగా ఆ వృద్ధుడు మరణించాడు. పెద్దాపురం వీర్రాజుపేట గ్రామానికి చెందిన వీరభద్రరావు భార్యకు పింఛను వస్తోంది. ఆయనకు కూడా పింఛను కోసం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చాడు. ఈ సంఘటన పెద్దాపురంలో విషాదం మిగిల్చింది.

గ్రామస్తులతో ఓఎన్‌జిసి చర్చలు విఫలం

ప్రజాశక్తి- అల్లవరం

గ్రామాభివృద్ధి కోసం ఓడలరేవు గ్రామంలో 17 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేపథ్యంలో గ్రామస్తులతో ఓఎన్‌జిసి అధికారులు గురువారం చేసిన చర్చలు విఫలం అయ్యాయి. స్థానిక తహశీల్దారు కారాలయం వద్ద ఓఎన్‌జిసి అధికారులు, ఆర్‌డిఒ సమక్షంలో చర్చలు నిర్వహించినా ఫలితం దక్కలేదు. దీనిపై అమలాపురం ఆర్‌డిఒ మాట్లాడుతూ గతంలో ఓఎన్‌జిసి అధికారులు ఇచ్చిన 18 హామీలు కాక గ్రామస్తులు మరిన్ని డిమాండ్ల కోసం పట్టుబట్టారని చెప్పారు. 12న ఓడలరేవు గ్రామాన్ని ఆర్‌డిఒ సందర్శించి వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతారని అధికారులు తెలిపారు. ఈ చర్చల్లో ఓఎన్‌జిసి జనరల్ మేనేజర్లు డికె కాల్‌రాయ్, ఆర్ముగం, డిజియం ప్రభు, తహశీల్దారు వడ్డి సత్యవతి, ఎస్‌ఐ ఇ.ప్రశాంతకుమార్ పాల్గొన్నారు.

పేదల కోసమే టిడిపి ప్రభుత్వం : మంత్రి లోకేష్

ప్రజాశక్తి-ప్రత్తిపాడు


లోకేష్‌కు జ్ఞాపిక ఇస్తున్న నేతలు

పేదల కోసమే టిడిపి ప్రభుత్వం పని చేస్తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం డిసిసిబి చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి అనుభవంతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలను, పంచాయతీ భవనాలను ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్మించామని చెప్పారు. టిడిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొన్నారు. 40 వేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసిన డిసిసిబి చైర్మన్ వరుపుల రాజాను మంత్రి లోకేష్ అభినందించారు. మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పాలనలోనే సంక్షేమ పథకాలు పేదలకు చేరుతున్నాయని, జిల్లాలో ఇప్పటికే ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టి సారించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు, కాకినాడ ఎంపీ తోట నరసింహం మాట్లాడుతూ చంద్రబాబు పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే చంద్రబాబు పాటు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు, జెడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, ఎఎంసి చైర్మన్ కొమ్ముల కన్నబాబు, టిడిపి మండల అధ్యక్షులు గొంతిన సురేష్, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరావు, యాళ్ల జగదీష్ పాల్గొన్నారు.

గండేపల్లి : అన్ని గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించే దిశగా పనిచేస్తున్నట్లు మంత్రి లోకేష్ అన్నారు. కె.నాయకంపల్లిలో సర్పంచ్ గోలి వరలక్ష్మి కొండలరావు అధ్యక్షతన ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని ప్రారంభించి నేడు అభివృద్ధి దిశలో కొనసాగుతున్నామంటే ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ ప్రజాశక్తి కారణమన్నారు. అధికారం చేపట్టిన వెంటనే రైతులకు రూ.2 కోట్ల 39 లక్షల రుణమాఫీ ప్రకటించడమే కాక డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున ఇస్తామని ప్రకటించి ఇప్పటికే రూ.6 వేలు అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు, టిడిపి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు, కోర్పు లచ్చయ్యదొర, సొసైటీ అధ్యక్షులు పరిమి బాబు, కుంచే రాజా, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసి యర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జి, కుంచే చినబాబు, రామకుర్తి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


శివాజీకి జ్ఞాపిక అందజేస్తున్న నేతలు

స్వర్ణాంధ్ర సేవలు భేష్ : కారెం శివాజీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం కార్పొరేషన్

స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వృద్ధులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ కారెం శివాజి ప్రశంసించారు. స్వర్ణాంధ్ర సేవాసంస్థ 20 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో శివాజి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధులు, వికలాంగులు, అనాథలకు అనేక సంస్థలు సేవ చేస్తున్నాయని చెప్పారు. తల్లిదండ్రుల ఆలనా పాలనా చూడకుండా బయటకు గెంటేస్తున్న నేటి రోజుల్లో స్వర్ణాంధ్ర లాంటి సేవా సంస్థ వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఆ సంస్థ నిర్వాహకులు గుబ్బల రాంబాబు కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావు, కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు, అజ్జరపు వాసు, రుంకాని వెంకటేశ్వరరావు, రాజగోపాల్, ప్రసాద్, ఎలిపే శ్రీనివాస్, విక్రమ్ జైన్, సిపి.రెడ్డి, బొమ్మన రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జీడి పిక్కల కార్మికుల శ్రమదోపిడీ

ప్రజాశక్తి - కోటనందూరు


సమావేశంలో ప్రసంగిస్తున్న బేబిరాణి

జీడి పిక్కల కార్మికుల శ్రమను యాజమాన్యం దోచుకుంటోందని, వారికి రావాల్సిన కనీస వేతనం చెల్లించడం లేదని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు బేబిరాణి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కోటనందూరు వెలుగు కార్యాలయంలో ఆశా వర్కర్లతో, సిఐటియు మహిళలతో ఆమె సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీడిపిక్కల ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులకు ఇఎస్‌ఐ అమలు చేయడం లేదని, బోనస్‌లు ఇవ్వడం లేదని, బాల కార్మికుల చేత పని చేయించుకుంటున్నారని చెప్పారు. జీడిపిక్కల ఫ్యాక్టరీలో పని చేస్తున్న తుని మండలం డి.పోలవరం గ్రామానికి చెందిన బాలిక పైల దేవికి జీడి పిక్కలను కట్టింగ్ చేస్తుండగా చేతి మూడు వేళ్ల తెగిపోయాయని తెలిపారు. ఆమెకు కనీసం ఇఎస్‌ఐ కూడా వర్తించలేదన్నారు. తుని మండలంలో నక్కపల్లి కొండబాబు, గొర్ల నాగరాజు హంసవరం జీడిపిక్కల ఫ్యాక్టరీలో కార్మికులుగా పనిచేస్తున్నారని, విధులకు వెళుతూ బైకు పై నుంచ పడిపోయారని చెప్పారు. కొండబాబుకు వెన్నెపూస విరిగిపోయిందని వీరిని కూడా జీడిపిక్కల యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి తక్షణమే యాజమాన్యం నష్టపరిహారాన్ని ఇవ్వాలని, మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించాలని, వెన్నుపూస ఆపరేషన్‌కూడా అయ్యే ఖర్చు యాజమాన్యమే భరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ పద్మ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో ఐక్య ఉద్యమాలు

ఉత్తేజాన్ని నింపిన సిపిఎం జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదారి గలగలలు

వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని ఐక్య ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం నిర్ణయించింది. రాజమహేంద్రవరంలో ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన పార్టీ రాజమహేంద్రవరం జిల్లా మహాసభల్లో అనేక తీర్మానాలను ఆమోదించారు. ప్రజా సమస్యలే సిపిఎం ఎజెండా అని పార్టీ స్పష్టం చేసింది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించేది సిపిఎం ఒక్కటేనని సభలు స్పష్టం చేశాయి. బిజెపి, టిడిపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని నాయకులు పిలుపు నిచ్చారు. సిపిఎం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఆదర్శ పాలన జరుగుతోందని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని మహాసభలు స్పష్టం చేశాయి. ఆదివాసీలు, ముంపు మండలాల ప్రజల సమస్యలు, పోలవరం నిర్వాసితుల సమస్యలు, నిరుద్యో గులు, ఆశ, అంగన్‌వాడీ, విద్య, వైద్యం భూసమస్యలు వంటి అనేక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని మహాభలు పిలుపునిచ్చాయి. సిపిఎం జిల్లా మహాసభలు రాజమహేంద్రవరంలో ఉత్సాహంగా, ఘనంగా సాగాయి. మన్యంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు, ప్రజలు, కార్మికులు, కర్షకులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు నూతన స్ఫూర్తితో భవిష్యత్ కర్తవ్యాలను మోసుకెళ్లారు. 250 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ మహాసభల్లో భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించారు. తొలిరోజు రాజమహేంద్రవరంలో భారీ ప్రదర్శన నగర ప్రజలను ఆకర్షించింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో నాయకుల ప్రసంగాలు ఆలోచింపజేశాయి. దేశంలో మోడీ ప్రజా వ్యతిరేక పాలనపైనా, రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలనపైనా నాయకులు విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని, ప్రజా పోరాటాలకు సిపిఎం ఎప్పుడూ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. మన్యంలో ఆదివాసీల సాంప్రదాయాలు, ఆచారాలు, మత విశ్వాసాలను ధ్వంసం చేసి ఆదివాసీల్లో మతోన్మాదాన్ని పెంచేందుకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ఆదివాసీలు, సిపిఎం శ్రేణులు తిప్పికొట్టాలని ప్రతినిధుల సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దడాల సుబ్బారావు పిలుపు నిచ్చారు. ప్రభుత్వ ఆగడాలను అడ్డుకునేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని, ఐక్య పోరాటాలకు పార్టీ పూర్తిగా సహకరిస్తుందని మరో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మిడియం బాబూరావు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్వాసితులు, నిరుద్యోగులు, ఆదివాసీలు, ప్రజలు, రైతులు, పేదలు ప్రభుత్వంపై ఉద్యమించాలని, ప్రజా పోరాటాలకు తమ పార్టీ అండగా ఉంటుందని మరో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి తెలిపారు. రాజమహేంద్రవరంలో రెండు రోజులు పాటు జరిగిన మహా సభలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తే జాన్ని నింపాయి. అనేక డిమాండ్లతో కూడిన తీర్మానాలను మహాసభల సంర్భంగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితు లవుతున్న గిరిజనులు, గిరిజనేతరులకు పూర్తి పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. పార్టీ రూపొందించిన తీర్మానాల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చాయి.